



# చైతన్యరథం


సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు







# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## దుబాయ్‌లో ఎన్టీఆర్ సజీవచరిత్ర పుస్తకావిష్కరణ

- పాల్గొన్న మంత్రి నిమ్మల, టీడీ జనార్దన్
- ఘనస్వాగతం పలికిన ఎన్ఆర్టీ సభ్యులు

13

## రాష్ట్రవ్యాప్తంగా 'ముస్తాబు'!

### ఎక్స్ పోస్టులో సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి (చైతన్య రథం): మన్యం జిల్లాలో బెస్ట్ ప్రాక్టీసెస్‌గావున్న 'ముస్తాబు' కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తుండటం ఆనందంగా ఉందని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా శనివారం తాళ్లపాలెం సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నాను.

విద్యార్థుల్లో క్రమశిక్షణ, పరిశుభ్రత,ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంచే వినూత్న కార్యక్రమం 'ముస్తాబు'పై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నాను. బెస్ట్ ప్రాక్టీసెస్‌గా ఉన్న ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నాం" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.






## అభివృద్ధి యజ్ఞానికి రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు

- రుషికొండకు బోడిగుండు కొట్టి.. యోగా దినోత్సవంపై విమర్శలా?
- ఒక్క మెడికల్ కాలేజీ కట్టలేని వ్యక్తులు.. పీపీపీపై విష ప్రచారం
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రాభివృద్ధి ఆగదు
- రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంలో అందరూ భాగస్వాములే
- వచ్చే మూడేళ్లలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు పూర్తి
- స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అది తాత్కాలికమే అవుతుందని, ప్రజలు భాగస్వాములైతేనే శాశ్వతమవుతుందని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా తాళ్లపాలెంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్‌పై నివేదిక ఇవ్వాలని గతంలో ప్రధాని కోరారని, ఆయన కోరిక మేరకు నివేదిక ఇచ్చినట్టు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంలోనే అనేక మార్పులు తీసుకొచ్చినట్టు వెల్లడించారు. "అందరి ఆరోగ్యం కోసం చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములవ్వాలి. యూజ్ రికవరీ, రీయూజ్ విధానంతో ముందుకెళ్లాలి. వాడిన ప్లాస్టిక్ ఇస్తే డబ్బు ఇచ్చేలా చూస్తున్నాం. వ్యర్థాలను వనరుగా, ఆస్తిగా మారుస్తున్నాం. ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు అవార్డులు ఇస్తున్నాం. వచ్చే ఏడాది జూన్‌నాటికి ఏపీని ప్లాస్టిక్‌రహిత రాష్ట్రంగా మారుస్తాం.

2

## ఎప్పుడూ మంగళగిరి సేవలోనే..



- ఐక్యతతోనే అభివృద్ధి సాధించగలుగుతాం
- పరీక్ష పెట్టే దేవుడు.. జయించే శక్తినీ ఇస్తాడు
- కృపా ప్రాంగణ పునఃప్రతిష్ట ఆరాధనలో మంత్రి లోకేష్
- కేక్ కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

6

## పార్టీ ఆదేశాలే శిరోధార్యం!

- ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పాటించాలి
- నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ నిర్వహణ మెరుగు
- కార్యక్రమాల అమలు తీరునూ పర్యవేక్షించాలి
- జోనల్ కో-ఆర్డినేటర్లకు మంత్రి లోకేష్ దిశానిర్దేశం

7



## మీకు యోగి ట్రీట్‌మెంటే కరెక్ట్

- అంతుచూస్తాం.. జైల్లో పెడతామని బెదిరిస్తున్నారు
- చిన్న పిల్లల మధ్య చిచ్చు పెడుతున్నారు
- అన్నం తినేవాడు ఎవడైనా ఇలా చేస్తాడా?
- ఇలాంటి పనులు చేసే వారికి సిగ్గుండాలి
- హద్దులు దాటి మాట్లాడితే మీ పరిస్థితి ఏంటి?
- అమరజీవి జలధార శంకుస్థాపనలో పవన్‌కళ్యాణ్



9

## జెన్ జెడ్‌గా విట్ సబ్ పోస్టాఫీస్

- ప్రారంభించిన కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని
- సేవా కేంద్రాలుగా మార్చడం లక్ష్యమని వెల్లడి

11

## పీపీపీపై సంతకం ఢిల్లీలో.. డ్రామా గల్లీలో..



- ద్వంద్వ వైఖరి జగన్ ఇంకా భ్రమల్లోనే బతుకుతున్నాడు
- మెడికల్ కాలేజీల నిర్మాణానికి జగన్ ఖర్చు చేసింది సున్నా
- పీపీపీ అంటే అర్థం తెలిసీ విషం చిమ్ముతున్నాడు
- పీపీపీలోనే మెడికల్ కాలేజీలు పూర్తి చేస్తాం..
- పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిస్తాం
- మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ మంత్రి సవిత

7



# అభివృద్ధి యజ్ఞానికి రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు

- రుషికొండకు బోడిగుండు కొట్టి.. యోగా దినోత్సవంపై విమర్శలా?
- ఒక్క మెడికల్ కాలేజీ కట్టలేని వ్యక్తులు.. పీపీపీపై విష ప్రచారం
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రాభివృద్ధి ఆగదు
- రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంలో అందరూ భాగస్వాములే
- వచ్చే మూడేళ్లలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు పూర్తి
- స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



తాళ్లపాలెం (చైతన్య రథం): ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అది తాత్కాలికమే అవుతుందని, ప్రజలు భాగస్వాములైతేనే శాశ్వతమవుతుందని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా తాళ్లపాలెంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్‌పై నివేదిక ఇవ్వాలని గతంలో ప్రధాని కోరారని, ఆయన కోరిక మేరకు నివేదిక ఇచ్చినట్టు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంలోనే అనేక మార్పులు తీసుకొచ్చినట్టు వెల్లడించారు. "అందరి ఆరోగ్యం కోసం చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములవ్వాలి. యూజ్ రికవరీ, రీయూజ్ విధానంతో ముందుకెళ్లాలి. వాడిన ప్లాస్టిక్ ఇస్తే డబ్బు ఇచ్చేలా చూస్తున్నాం. వ్యర్థాలను వనరుగా, ఆస్తిగా మారుస్తున్నాం. ఉత్తమ పారిశుధ్య కార్మికులకు అవార్డులు ఇస్తున్నాం. వచ్చే ఏడాది జూన్‌నాటికి ఏపీని ప్లాస్టిక్‌రహిత రాష్ట్రంగా మారుస్తాం. ఇప్పటికే సచివాలయంలో ప్లాస్టిక్ వాడకుండా చర్యలు చేపట్టాం. గత ప్రభుత్వం వదిలిన 86 లక్షల టన్నుల చెత్తను తొలగించాం. రీసైక్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. జనవరి 26 నాటికి ఏ రోడ్డుపైనా చెత్త కనిపించకూడదు. ప్రస్తుతం 26 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ఉన్నాయి. అవసరమైతే 100 రథాలు ఏర్పాటు చేసి పొడిచెత్త సేకరిస్తాం. మీరు ఇచ్చిన పొడిచెత్తకు డబ్బు కూడా ఇస్తాం. ఇంట్లో చెత్త ఊడ్చి రోడ్డుపై వేయడం మానుకోవాలి. అందరిలో సామాజిక స్పృహ రావాలి. రోడ్లు కూడా మనవే. అర్బన్ ప్రాంతాల్లో డోర్ టూ డోర్ చెత్త సేకరిస్తారు. ఇంట్లో చెత్తను మీరే కంపోస్టుగా తయారు చేసుకోవచ్చు. పట్టణాల్లో 5 లక్షల ఇళ్లలో, గ్రామాల్లో 10 లక్షల ఇళ్లలో కంపోస్ట్ తయారు చేయాలనేది లక్ష్యం. వీలున్న ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

రుషికొండ ప్యాలెస్ కోసం రూ.500 కోట్లు దుర్వినియోగం చేసిన వాళ్లు... ప్రజారోగ్యం కోసం యోగా నిర్వహించిన తమపై విష ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్, రంగు రాళ్లపై బొమ్మల కోసం వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారే కానీ ఒక్క మెడికల్ కాలేజీ అయినా కట్టారా? అని ప్రశ్నించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు కడుతుంటే జైల్లో పెడతామని బెదిరించడం వారి రాక్షసత్వానికి నిదర్శనమని సీఎం అన్నారు. ముందుగా పారిశుధ్య కార్మికులతో ముచ్చటించిన చంద్రబాబు.. తర్వాత కంపోస్ట్ తయారీ యార్డును సందర్శించారు. అనంతరం ప్రజావేదిక సభనుంచి మాట్లాడుతూ.. 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. కేవలం ఒక కార్యక్రమంలా కాకుండా ప్రజల జీవన విధానంలో మార్పు తేవాలనే లక్ష్యంతో దీనికి శ్రీకారం చుట్టాము. గ్రామాలు పరిశుభ్రంగా ఉండటమే కాదు... ఆలోచనలూ స్వచ్ఛంగా ఉండాలి. ఈ స్వచ్ఛ ఉద్యమంలో ముందుండి నడిపిస్తున్న పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈసారి పర్యావరణంలో అవకాశాలు అందుకోవడం థీమ్‌గా తీసుకున్నాం. పర్యావరణం మనకు జీవనోపాధి కల్పిస్తుంది. సమగ్ర ఆర్థికవృద్ధికి దోహద పడుతుంది. వ్యర్థాలు-మురుగు నీటి నిర్వహణ, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్టింగ్, పారిశుధ్య సేవలు, హరిత ఉత్పత్తులు, సర్క్యులర్ ఎకానమీ కార్యకలాపాలు... ఇవన్నీ స్థానికంగా ఉపాధి కల్పించేవే. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల రీసైక్లింగ్ పాలసీ 2025ను తీసుకువచ్చాం. పొడి, తడి చెత్తను వేరు చేయడంపై చాలామందిలో అవగాహన వచ్చిందని పలువురు పారిశుధ్య కార్మికులు స్వయంగా నాకు చెప్పారు. వ్యర్థాలను వనరుగా, సంపదగా మారుస్తూ సర్క్యులర్ ఎకానమీకి అసలైన అర్థాన్నిచ్చాం. స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో పారిశుధ్య కార్మికులే నిజమైన సైనికులు. అందుకే వారి గౌరవం పెరిగేలా, వారి ఆరోగ్యానికి భద్రత కల్పించేలా చర్యలు తీసుకున్నాం. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాకారం అవుతుంది" అన్నారు. కార్యక్రమంలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి 21 విభాగాల్లో 69 రాష్ట్రస్థాయి, 1,257జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు.

## అభివృద్ధికి రాక్షసుల్లా అడ్డంకులు

ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుంటే.. కొందరు రాక్షసులు వివిధ రూపాల్లో అభివృద్ధి యజ్ఞాన్ని అడ్డుకుంటున్నారు. ఐటీ కంపెనీలకు భూములిస్తే కేసులు వేస్తున్నారు. కానిస్టేబుళ్ల నియామకాలపైనా కోర్టులకు పోతున్నారు. పీపీపీలో మెడికల్ కాలేజీలు కడుతుంటే ప్రైవేటుపరమని అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. యోగా మన భారతీయ సంపద. యోగాకు ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. ప్రపంచ గుర్తించేలా, వైజాగ్ పేరు మారుమోగేలా యోగా డే నిర్వహిస్తే దానిపైనా తప్పుడు ఆరోపణలతో విష ప్రచారం చేస్తున్నారు. విశాఖను గంజాయి, డ్రగ్స్ కేంద్రంగా వారు చేస్తే ఏఐ, డేటా సెంటర్, యోగా క్యాపిటల్‌గా మేము తయారు చేసాం. గంజాయి వనాలుగా మార్చిన ప్రాంతాన్ని అరకువనంగా మార్చాం. కూటమి పాలనలో దందాలు లేవు. గత పాలకులు రుషికొండ ప్యాలెస్‌కు గుండు కొట్టించారు. రూ.500 కోట్ల ప్రజాధనం వృథా చేశారు. సర్వే రాళ్లపై రూ.700 కోట్లు ఖర్చు చేశారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా లక్ష్య సాధనలో వెనక్కు తగ్గేది లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ

'గత పాలకులు చెత్తపై పన్ను వేయడమే కాకుండా 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చెత్త మొత్తం తొలగించాం. 2026 జూన్‌నాటికి ప్లాస్టిక్ రహిత ఏపీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్ట్ తయారీతో ఏ రోజు చెత్తను ఆరోజు ప్రాసెస్ చేస్తున్నాం. జనవరి 26నాటికి రాష్ట్రంలో రోడ్డుపై చెత్త అనేది కనపడకూడదు. ఫిబ్రవరి 15నాటికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఇంటి దగ్గర చెత్త సేకరించేలా ఏర్పాట్లు చేస్తాం. అక్టోబర్ 26నాటికి పొడి తడి చెత్త వేరు చేయడం 100 శాతం పూర్తి కావాలి. గ్రామాల్లో 10 లక్షల ఇళ్లలో కంపోస్ట్ తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంటి వ్యర్థాలను కంపోస్ట్‌గా తయారు చేసుకొని కూరగాయలు పండించుకోవచ్చు. వీలైనంత వరకూ కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలి. వచ్చే ఏడాది అక్టోబర్ 2 తర్వాత ఎక్కడా ప్లాస్టిక్ కనపడకూడదు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 25 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ఉన్నాయి. త్వరలో మరో 100 ప్రారంభిస్తాం. ప్రతీ ఉమ్మడి జిల్లాకు 6 నుంచి 8 చొప్పున స్వచ్ఛ రథాలు కేటాయిస్తాం. స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేశాక గ్రామాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇంట్లో చెత్త తీసి రోడ్డుపై వేసే అలవాట్లు మానుకోవాలి. అందరిలో సామాజిక స్పృహ రావాలి' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## పరిశ్రమల హబ్‌గా అనకాపల్లి

"గత పాలకులు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఆర్థికంగా దెబ్బతీశారు. ఎన్ని ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు చేశాం. ప్రధాని మోదీ, మిత్రులు పవన్ కల్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకుంటున్నాం. నాతో సహా నేతలు, కలెక్టర్లు, ఎస్పీలు సహా గ్రామస్థాయి అధికారి వరకు ఎలా పని చేస్తున్నారో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాను. అనకాపల్లి జిల్లాను పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. ఇప్పటికే పరిశ్రమల కోసం రాంబిల్లి, పూడి, నక్కపల్లి, వల్లూరు, మాకవరపాలెంలో 24,843 ఎకరాలు అభివృద్ధి చేస్తున్నాం. కోడూరు, పరవాడ, అచ్యుతాపురంలో ఎంఎస్ఎంఈ పార్కులు తెస్తున్నాం. జిల్లాలో తొలి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ నక్కపల్లిలో 93 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు అవుతోంది. మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం ఎలిప్‌కు 32 ఎకరాలు కేటాయించాం. జిల్లాలో 46 భారీ పరిశ్రమలు నిర్మాణ దశలో ఉన్నాయి. దేశంలోనే రెండో అతిపెద్ద బెల్లం మార్కెట్ ఇక్కడ ఉంది. అనకాపల్లి బెల్లాన్ని కూడా ప్రమోట్ చేస్తాం. ఉత్తరాంధ్రలో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. ఇటీవల ఢిల్లీ పర్యటనలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని నిధులు కోరాము. అరకు కాఫీకి ప్రపంచ గుర్తింపు తెచ్చాం. కేజీ అరకు రూ.10,000కు కొనుగోలు చేశారంటే ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు" అని సీఎం పేర్కొన్నారు.

## ప్రపంచమంతా విశాఖవైపు చూస్తోంది

"కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రపంచమంతా విశాఖవైపే చూస్తోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, అంతర్జాతీయస్థాయి ప్రాజెక్టులతో ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారబోతున్నాయి. ఇటీవల విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సు ద్వారా రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 610 ఎంవోయూలు కుదిరాయి. ఎస్ఐపీబీ ద్వారా మరో రూ.8.29 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. వీటిద్వారా మొత్తం 23 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. భాగస్వామ్య సదస్సులో అనకాపల్లి జిల్లాకు సంబంధించి 11 ఎంఓయూలు కుదిరాయి. విశాఖకు గూగుల్ వస్తోంది. ఇప్పటికే కాగ్నిజెంట్ వచ్చింది. టీసీఎస్ సహా అనేక ప్రతిష్టాత్మక సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు మొదలు పెడుతున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ -నిప్పాన్ స్టీల్‌లాంటి ప్రపంచస్థాయి సంస్థ జిల్లాలో పెట్టుబడి పెడుతోంది. రూ.1.85 లక్షల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ సంస్థ ద్వారా 20 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తోంది. టూరిజం, టెక్నాలజీ, నాలెడ్జ్‌కు విశాఖ కేంద్రం కాబోతోంది. ఇప్పటికే రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు.







ముఖ్యమంత్రి చంద్రబాబు అనకాపల్లి నియోజకవర్గం కశింకోటలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో కలిసి చెత్తనుంచి సంపద సృష్టి కేంద్రాలను పరిశీలించారు. చెత్త సేకరణపై పారిశుధ్య కార్మికులు, స్థానిక ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంపోస్ట్ తయారీ యార్డ్ సందర్శించారు. చెత్తను కంపోస్ట్‌గా తయారుచేసి రైతులకు ఎరువులను అందిస్తున్న కంపోస్ట్ యూనిట్ నిర్వాహకుడితో సీఎం చంద్రబాబు మాట్లాడారు.















# చిన్న ఆలోచనలే.. అభివృద్ధికి మార్గాలు

- త్వరలోనే 75 లక్షలమంది విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు
- రాష్ట్రవ్యాప్తంగా 'ముస్తాబు' ప్రకటించిన సీఎం చంద్రబాబు
- తాళ్లపాలెం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్లో విద్యార్థినులతో ముఖాముఖి
- పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ చొరవను అభినందించిన సీఎం

అనకాపల్లి, తాళ్లపాలెం (చైతన్య రథం): చిన్న చిన్న ఆలోచనలు ఒక్కో సందర్భంలో అభివృద్ధికి బాటలు వేస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించే విధానాలను స్వయంగా సీఎం పరిశీలించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆలోచనతో రూపుదిద్దుకున్న కార్యక్రమాన్ని తాళ్లపాలెం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేలా ప్రారంభిస్తున్నానని ముఖ్యమంత్రి ప్రకటించారు. రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థినులతో ముఖ్యమంత్రి కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... "విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రతను, ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా కార్యక్రమం చేపట్టాం. పాఠశాలకు చక్కటి యూనిఫాంతో వచ్చి పరిశుభ్ర వాతావరణంలో చదువుకోవాలి. ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లాలో ముస్తాబు కార్యక్రమం ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఈతరహా కార్యక్రమాలవల్ల విద్యార్థుల్లో శ్రద్ధ పెరుగుతుంది. ప్రభుత్వ, ప్రయివేట్ స్కూళ్లలో 75 లక్షలమంది విద్యార్థులు ఇంటర్ వరకూ చదువుతున్నారు. ముస్తాబులాంటి కార్యక్రమంవల్ల వ్యక్తిగత శుభ్రతతోపాటు నాయకత్వ లక్షణాలు అలవడతాయి. చక్కగా తలదువ్వుకోవటం, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవటంవల్ల ఆరోగ్యంగా ఉంటారు. డబ్బులను ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండానే 'ముస్తాబు' కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఇలాంటి వినూత్నమైన ఆలోచనలతో మంచి ఫలితాలు వస్తాయి. విద్యార్థులందరికీ మంచి భవిష్యత్తు రావాలని కోరుతున్నాను. తల్లితండ్రులతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యార్థులపైనే ఆశలు పెట్టుకుంది. అందరికీ 'తల్లికి వందనం' కింద ఆర్థిక సాయం అందించాం. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, భోజనం అన్నీ ఉచితంగానే ఇస్తున్నాం. జీవితంలో ఏం సాధించాలన్నా చిన్న వయస్సునుంచే కృషి చేయాలి. విద్యార్థులంతా రాష్ట్రానికి చెందిన ఆస్తి. విద్యార్థులు నాలెడ్జి ఎకానమీలో భాగం కావాలి. మంచి ఉపాధి, ఉద్యోగాల్లో విద్యార్థులంతా రాణించాలని ఆకాంక్షిస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షలమంది విద్యార్థుల ఆరోగ్యాన్ని కూడా త్వరలోనే పరీక్షిస్తాం. విద్యార్థులంతా ఆరోగ్యంగా ఉండేలా మంచి పౌష్టికాహారం ఇస్తున్నాం. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యాశాఖలో వినూత్నమైన సంస్కరణలు తీసుకువస్తున్నారు. వివిధ శాఖల మంత్రులు కూడా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకే కృషి చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మార్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. కొన్ని ఆలోచనలు అందరిలోనూ విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తాయి. అలాంటి కార్యక్రమమే ముస్తాబు. అందుకే దీన్ని అన్నిచోట్లా అమలు చేయాలని నిర్ణయించాం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.
















**స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కొత్తగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ రథాలను సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 అభివృద్ధి పనుల్లో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు, ఫీకల్ స్లెడ్జ్ శుద్ధి ప్లాంట్లు, గోబర్‌దన్ ప్లాంట్లు, గ్రే వాటర్ నిర్వహణ నిర్మాణాలువంటి రూ.68.25 కోట్లతో చేపట్టనున్న పనులకు ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రజావేదిక సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.**

# 79వ ప్రజాదర్బార్‌లో లోకేష్

- మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహణ
- వివిధ సమస్యలపై వినతులు స్వీకరణ
- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ

మంగళగిరి (చైతన్య రథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ 79వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలతో బాధపడుతున్న వారినుంచి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోసం సిబ్బందికి అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీలో మెడికల్ అన్‌ఫిట్ అయిన 170 మంది ఉద్యోగుల పిల్లలకు తగిన ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని బాధితులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు అనారోగ్య కారణాలతో మెడికల్ అన్‌ఫిట్ అయితే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని 2015లో ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. వైసీపీ హయాంలో సర్క్యులర్‌ను అమలు చేయకపోవడంతో తీవ్రంగా నష్టపోయామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. 6వేలకు పైగా ఓటింగ్ కలిగిన అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం కొండూరు పంచాయతీని విభజించాలని గ్రామస్థులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. టీడీపీ సానుభూతిపరులమనే కక్షతో వైసీపీ హయాంలో అప్పటి ఎమ్మెల్యే కాపు రామచంద్రరావు ప్రోద్బలంతో తమపై నమోదు చేసిన అక్రమ కేసులను రద్దు చేయాలని అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం ఆవులదట్ల గ్రామానికి చెందిన గొల్ల బ్రహ్మానందం విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా పెదరావిపాడులో తమ రెండున్నర ఎకరాల భూమిని వైసీపీకి చెందిన బి.నాగిరెడ్డి, బి.శివరామిరెడ్డి ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని ముండ్లమూరు మండలం నాయుడుపాలెంకు చెందిన ఎమ్.శారదాంబ, ఎమ్.సునీత కోరారు. ఆయా అర్జీలను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.















## సురక్షిత జలాలకు నెలవు.. ‘అమరజీవి జలధార’

**- పవనన్న భగీరథ యత్నానికి అభినందనలు**

అమరావతి (చైతన్య రథం): ఇంటింటికీ కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ‘అమరజీవి జలధార’ పథకానికి శంకుస్థాపన చేయడం శుభపరిణామమని మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. “జనాలకు స్వచ్ఛమైన జలాలు అందించేందుకు పవనన్న చేసిన భగీరథ ప్రయత్నం ఫలించింది. ‘అమరజీవి జలధార’ పథకానికి శ్రీకారంచుట్టి, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో హామీని నెరవేరుస్తున్న పవనన్నకు హృదయపూర్వక అభినందనలు” అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.





# ఎప్పుడూ మంగళగిరి సేవలోనే..

## ఐక్యతతోనే అభివృద్ధి సాధించగలుగుతాం - పరీక్ష పెట్టే దేవుడు.. జయించే శక్తినీ ఇస్తాడు

### కృపా ప్రాంగణ పున:ప్రతిష్ట ఆరాధనలో మంత్రి లోకేష్ - కేక్ కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి





మంగళగిరి (చైతన్య రథం): నాడు, నేడు, ఎప్పుడూ మంగళగిరి ప్రజల సేవలో ఉంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి మండలం ఆత్మకూరు పరిధిలోని తెనాలి రోడ్డులో కృపాసమాజం వారి కృపాప్రాంగణం పున:ప్రతిష్ట ఆరాధన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కృపాప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. కృపా సమాజం ఆధ్వర్యంలో కృపా ప్రాంగణం పునర్ నిర్మాణం చేసుకుని ప్రారంభించుకోవడం చాలా చాలా ఆనందంగా ఉంది. దేవుడు ఒక్కోసారి మనకు పరీక్షలు పెడతాడు. వాటిని జయించే శక్తి కూడా ఆ దేవుడే ఇస్తాడు. అలాంటి పరీక్ష మన కృపా సమాజానికి దేవుడు పెట్టాడు. ఆ సమస్యను పరిష్కరించే శక్తి మన పాస్టర్ బేతు వివేక్ గారికి ఆ దేవుడు ఇచ్చాడు. ఆయన సంకల్పంతో సమస్యను పరిష్కరించారు. 7 నెలల్లోనే కృపా ప్రాంగణాన్ని కలిసికట్టుగా పునర్ నిర్మించుకున్నాం. దేవుడి ఆశీస్సులు వల్లే ఇది సాధ్యమైంది. మతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ఉందాంమతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ఉండాల్సిన అవసరం ఉంది. క్రిస్మస్ మాసం సందర్భంగా మన ఇంటి పక్కన, వీధిలో, గ్రామంలో ఉన్నవారికి సాయపడదాం. ఒక్కరితో అన్ని సమస్యలు పరిష్కారం కావు. సమాజం కలిసివస్తే కలిసికట్టుగా సమస్యలు పరిష్కరించుకోవచ్చు. 2019లో దేవుడు నాకో పరీక్ష పెట్టాడు. దానిని జయించే శక్తి కూడా ఇచ్చాడు. మంగళగిరిలో కమ్యూనిటీ భవనాలను నిర్మించడంతో పాటు స్మశానాలను అభివృద్ధి చేస్తున్నాం. నాడు, నేడు, ఎప్పుడూ మంగళగిరి ప్రజల సేవలో ఉంటానని మంత్రి చెప్పారు. అనంతరం క్రిస్మస్ ను పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లకు నారా లోకేష్ చేతుల మీదుగా నూతన వస్త్రలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ బేతు వివేక్, బేతు ప్రశాంత్, కె.విజయ్, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.








# హ్యాట్సాఫ్ మేడమ్

- మీ అంకితభావం.. పదిమందికీ ఆదర్శం
- మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్‌కు లోకేష్ ప్రశంస

అమరావతి (చైతన్యరథం): అంకిత భావం,సేవాదృక్పథంతో విధులు నిర్వర్తి స్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మోటూరి మంగారాణి అంకిత భావాన్ని విద్య,ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రశంసించారు. తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరంలోని లాలాచెరువు నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో మేథ్స్ స్కూల్ అసిస్టెంట్‌గా మోటూరి మంగారాణి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తరగతిలో విద్యార్థులను ఆకట్టుకునేలా బోధన చేస్తూనే.. రైమ్స్, ఆటల ఆధారిత పాఠాలు, స్ఫూర్తి కథలు, 3డి యానిమే షన్ వీడియోలు రికార్డుచేసి 'మంగారాణి లెసన్స్' యూట్యూబ్ చానల్‌లో పోస్టు చేస్తూ..లక్షలాది మందికి విద్యను చేరువ చేస్తున్నారు. టీచర్‌గా మంగారాణి అంకితభావానికి ఫిదా అయిన మంత్రి లోకేష్.. అదే విషయాన్ని ఎక్స్ వేదికగా పోస్టుపెడుతూ.. 'మీకు హ్యాట్సాఫ్ మేడమ్. విద్యపట్ల మీ అంకితభావాన్ని మాటల్లో చెప్పలేం. అంతేకాదు, లాలా చెరువు ప్రైమరీ స్కూల్ 4వ తరగతి విద్యార్థి సత్తి చరణ్ తేజ్‌కు ఇటీవల యాక్సిడెంట్ అయితే, టీచర్లతో కలిసి విరాళాలు సేకరించి, వైద్యానికి సాయం అందించిన మీ సేవాస్ఫూర్తి అభినంద నీయం. టెక్స్ట్‌బుక్ రైటర్‌గా, టీచర్ ట్రైనర్‌గా ఉంటూ, ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేస్తున్న మంగారాణి మేడమ్‌వంటి వారంతా కలిసి పనిచేస్తేనే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కల సాకారమవుతుంది" అని పోస్టులో అభినందనలు తెలిపారు.



# పార్టీ ఆదేశాలే శిరోధార్యం!



- ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పాటించాలి
- నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ నిర్వహణ మెరుగు
- కార్యక్రమాల అమలు తీరునూ పర్యవేక్షించాలి
- జోనల్ కో-ఆర్డినేటర్లకు మంత్రి లోకేష్ దిశానిర్దేశం

మంగళగిరి (చైతన్య రథం): అందరికీ పార్టీనే సుప్రీం అని, పార్టీ ఆదేశాలను ప్రతిఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్లను ఆదేశించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్లతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ఆయా నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ నిర్వహణ మెరుగుపడింది. దీనిని మరింత ముందుకు తీసుకెళ్లేలా జోనల్ కో ఆర్డినేటర్లు చొరవ చూపాలన్నారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల అమలుతీరును క్షేత్రస్థాయిలో జోనల్ కోఆర్డినేటర్లు పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు.

ఏమైనా లోటుపాట్లుంటే పార్టీ దృష్టికి తీసుకురావాలి. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పెండింగ్‌లోవున్న అనుబంధ కమిటీల నియామకాలను త్వరితగతిన పూర్తిచేయాలి. మిగిలిన సంస్థాగత కమిటీల నియామకం కూడా పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలో జోనల్ కో ఆర్డినేటర్‌లు మంతెన సత్యనారాయణ రాజు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, సుజయ్ కృష్ణ రంగారావు, దీపక్‌రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవి రావు, మందలపు రవి, పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# పీపీపీపై సంతకం ఢిల్లీలో.. డ్రామా గల్లీలో..

- ద్వంద్వ వైఖరి జగన్ ఇంకా భ్రమల్లోనే బతుకుతున్నాడు
- కోడికత్తి, గులకరాయి.. ఇప్పుడు సంతకాల డ్రామా
- మెడికల్ కాలేజీల నిర్మాణానికి జగన్ ఖర్చు చేసింది సున్నా
- పీపీపీ అంటే అర్థం తెలిసీ విషం చిమ్ముతున్నాడు
- సూపర్ సిక్స్ సహా ఎన్నో పథకాలు అమలు చేశాం
- పీపీపీలోనే మెడికల్ కాలేజీలు పూర్తి చేస్తాం..
- పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిస్తాం
- మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ మంత్రి సవిత

మంగళగిరి (చైతన్య రథం): మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంకా పాత భ్రమల్లోనే బతుకుతున్నారని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి మంత్రి ఎస్ సవిత ఎద్దేవా చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజలను ఏదోక విధంగా తప్పుదోవ పట్టించి 'డైవర్షన్' రాజకీయం చేయాలని చూస్తున్నారని, కానీ ప్రజలే ఆయన్ను రాజకీయాల నుండి డైవర్షన్ చేసి ఇంటికి పంపారని ఎద్దేవా చేశారు. "మెడికల్ కాలేజీల విషయంలో జగన్‌వి పచ్చి అబద్ధాలు. మీ ఎంపీలు ఢిల్లీలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో పీపీపీ మోడల్‌కు మద్దతు తెలుపుతూ సంతకాలు పెడతారు. కానీ అతను మాత్రం ఇక్కడ గల్లీకి వచ్చి రాజకీయ డ్రామాలు ఆడుతున్నారు. పీపీపీ మోడల్ ద్వారా ఇతర రాష్ట్రాలు ఏవిధంగా అభివృద్ధి చెందుతున్నాయో ప్రజలందరికీ క్లారిటీ ఉంది. గతంలో కోడికత్తి డ్రామాలు, గులకరాయి డ్రామాలతో ప్రజలను నమ్మించవచ్చని భావించారు. ఇప్పుడు మళ్ళీ 'కోటి సంతకాలు' అంటూ కొత్త నాటకానికి తెరలేపారు. గతంలో మిమ్మల్ని నమ్మి మోసపోయామని గ్రహించిన ప్రజలు, ఈసారి కూటమి ప్రభుత్వానికి పట్టంగట్టారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది" అని సవిత స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీల ఏర్పాటుపై జగన్ మాటల్లో వాస్తవం లేదని దుయ్యబట్టారు. "17 కాలేజీలు తెచ్చానని చెప్పుకుంటున్న జగన్, వాటి కోసం రాష్ట్రం నుండి పెట్టిన పెట్టుబడి సున్నా. ఖర్చు పెట్టిన రూ.1550 కోట్లు కూడా కేంద్ర నిధులే. కాలేజీలు ఏ దశలో ఉన్నాయి? మీరు చేసిన ఖర్చు ఎంత? అనే విషయాలపై ఆరోగ్య మంత్రి త్వరలోనే లెక్కలతో సహా మీ ముసుగు తొలగిస్తారని సవిత హెచ్చరించారు. నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్య విద్యను, మెరుగైన వైద్యాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. "అందుకే పీపీపీ మోడల్‌లో కాలేజీలను పూర్తి చేయాలని నిర్ణయించాం. ఈ విషయంలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్నది గొప్ప నిర్ణయం. ప్రజలకు మేలు జరుగుతుంటే దానిమీద కూడా రాజకీయం చేయడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం. మేము క్లారిటీగా ఉన్నాం. మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో పూర్తి చేస్తాం. ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తాం. మీలాగా పరిపాలనను గాలికి వదిలేసే ప్రసక్తే లేదు. పీపీపీ మోడల్ అంటే ఏమిటో జగన్‌కు తెలుసు. ఇతర రాష్ట్రాల్లో అది ఎంత సక్సెస్ అయిందో కూడా తెలుసు. కానీ కేవలం రాజకీయ లబ్ధి కోసమే విషం కక్కుతున్నారు. కాంట్రాక్టర్లను, అధికారులను బెదిరించడం.. ప్రపంచ బ్యాంకుకు ఉత్తరాలు రాసి రాష్ట్రానికి అప్పు పుట్టకుండా చేయడం.. పెట్టుబడిదారులు రాకుండా అడ్డుకోవడం.. ఇదా మీ రాజకీయం? మీరు ఏంచేసినా ప్రజలు మిమ్మల్ని నమ్మరు. ఆఖరికి మీ సొంత తల్లి, చెల్లి కూడా మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరంటే మీ వ్యక్తిత్వం ఏంటో అర్థమవుతోంది" అని మంత్రి సవిత ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే అన్ని శాఖలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని అన్నారు. "సూపర్ సిక్స్ పథకాలతోపాటు చెప్పని ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఐటీ మంత్రి లోకేశ్ దేశవిదేశాలు తిరిగి భారీగా పెట్టుబడులను, పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశాం. రోడ్లపై గుంతలు పూడ్చడం దగ్గర నుండి మహిళా సంక్షేమం వరకు అన్ని రంగాల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని వివరించారు.




"జగన్, మీలాగా మేము పరిపాలనను గాలికి వదిలేయలేదు. రాజధానిని నాశనం చేసి, పోలవరాన్ని పడకేయించి, టిడ్కో ఇళ్లను గాలికి వదిలేసిన చరిత్ర మీది. ప్రజాధనంతో కట్టిన ప్రజావేదికను కూల్చారు. బీసీ భవనాలను, గురుకులాలను పట్టించుకోలేదు. బీసీలపై అక్రమ కేసులు పెట్టారు. మీ దెబ్బకు ఉన్న పరిశ్రమలు కూడా రాష్ట్రం విడిచి వెళ్లిపోయాయి. కానీ మేము మీరు గాలికి వదిలేసిన మెడికల్ కాలేజీలను, టిడ్కో ఇళ్లను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తున్నాం. ప్రజల సొమ్ముతో మొదలైన ఏ ప్రాజెక్టునైనా పూర్తి చేయాలన్నదే మా ప్రభుత్వ ధ్యేయం. మీలాంటి డైవర్షన్ పాలిటిక్స్ మాకు అవసరం లేదు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం సలహాలు ఉంటే ఇవ్వండి. అంతేగానీ అభివృద్ధిని అడ్డుకుంటూ 'ఆంధ్రప్రదేశ్ ద్రోహి'గా మిగిలిపోవద్దు" అని మంత్రి సవిత హితవు పలికారు. మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో పూర్తి చేసి తీరుతామని, ప్రజలకు అత్యుత్తమ వైద్యం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. "అధికారంలోకి వస్తాం.. గుడ్డలు ఊడదీసి కొడతాం.. పోలీసులు సముద్రంలో దాక్కున్నా వదిలిపెట్టం" అంటూ జగన్ అరాచక భాష మాట్లాడుతున్నారు. జగన్, ముందు ఆ భ్రమల్లోంచి బయటకు రండి. గతంలో 'నేనే 30 ఏళ్ల ముఖ్యమంత్రిని' అని రొమ్ము విరుచుకుని చెప్పారు కదా. మరి ప్రజలు మీకు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఎందుకు ఇవ్వలేదో ఒక్కసారి ఆలోచించుకోండి. మీ పార్టీ ఉనికి కోల్పోయింది. మీ చాప్టర్ క్లోజ్ అయిపోయింది" అని సవిత ఘాటుగా విమర్శించారు. "మీరు చేసేవన్నీ డైవర్షన్ పాలిటిక్స్ అని ప్రజలకు అర్థమైపోయింది. ఆ కోటి సంతకాలకి ఏవైనా ఆధార్ ప్రూఫ్‌లుంటే అవి కూడా జత చేయండి. ఎందుకంటే ప్రజలు మీతో ప్రయాణించడానికి సిద్ధంగా లేరు. మీరు ఎన్ని నాటకాలు ఆడినా, ప్రజలు మీవైపు తిరిగి చూసే పరిస్థితి లేదు" అన్నారు. రాష్ట్రాన్ని 'స్వర్ణాంధ్రప్రదేశ్'గా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. మళ్ళీ మళ్ళీ అధికారంలోకి వచ్చేది కూటమి ప్రభుత్వమేనన్న విషయం గుర్తుంచుకోవాలని జగన్‌కు హితవు పలికారు. రాష్ట్ర ద్రోహిగా మిగిలిపోకుండా, ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు పక్కనపెట్టి అభివృద్ధికి సహకరించాలని హితవు చెప్పారు. ప్రజల సొమ్ముతో కట్టిన ఆస్తులను కాపాడుతూ, రాష్ట్ర భవిష్యత్తు కోసం మేము పని చేస్తున్నాం. మీ బెదిరింపులకు, డ్రామాలకు భయపడేది లేదని మంత్రి సవిత తీవ్రస్వరంతో హెచ్చరించారు.

చైతన్యరథం

## పూలు అమ్మే మా నాన్నను ఎన్టీఆర్ 14శాఖలకు మంత్రిని చేశారు..!

## చంద్రబాబునాయుడే నా రాజకీయ గురువు

# బిసిలకు పుట్టినిల్లు తెలుగుదేశం



ఎస్. సవిత
రాష్ట్ర బీసీ సంక్షేమం & చేనేత, జౌళి శాఖల మంత్రి.



(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)

తన తండ్రి గారి పేరిట స్థాపించిన ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ చంద్రబాబు గారి ప్రోత్సాహంతో 2009లో తెలుగుదేశం పార్టీలో చేరిన సంజీవరెడ్డిగారి గారి సవిత... తక్కువ వ్యవధిలోనే ఒక్కో మెట్టు ఎదుగుతూ రాష్ట్ర మంత్రి స్థాయికి చేరుకున్నారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా పెనుగొండ ఎమ్మెల్యేగా ఎన్నికైన సవిత... కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర బిసి సంక్షేమం, జౌళిశాఖల మంత్రిగా అవకాశం పొందారు. పూలవ్యాపారం చేసుకునే తన తండ్రి ఎస్.రామచంద్రారెడ్డి అన్న ఎన్టీఆర్ ఆశీస్సులతో రాజకీయాల్లోకి వచ్చి 14శాఖలకు మంత్రిగా పనిచేశారు, తొలిసారి ఎమ్మెల్యే అయిన నన్ను బాబుగారు కీలకమైన శాఖలకు మంత్రిని చేశారు, టిడిపిలో బిసిలకు పెద్దపీట వేస్తారనడానికి మా కుటుంబమే నిదర్శనం. రాష్ట్రం కోసం చంద్రబాబునాయుడు గారు పడే కష్టం, ఆయన పనితీరును చూసి రాజకీయాల్లోకి వచ్చానని అంటున్న మంత్రి సవిత అంతరంగం ఆమె మాటల్లోనే...!

### నా రాజకీయ గురువు చంద్రబాబే!

పెనుగొండలో 1977లో పుట్టిన నేను ఇంటర్మీడియట్ వరకు అక్కడే చదువుకున్నాను. ఆ తర్వాత తిరుపతిలో డిగ్రీ పూర్తిచేశాను. నాన్న ప్రోత్సాహం, చంద్రబాబు గారి ఆశీస్సులతో 2009నుంచి టిడిపిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాను. 2014-19 నడుమ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేశాను. మా నాన్న ఎస్ రామచంద్రారెడ్డి ఎన్టీఆర్ హయాంలో మంత్రిగా, చంద్రబాబునాయుడు హయాంలో హిందూపురం ఎంపిగా పనిచేశారు. రాజకీయాల్లో చంద్రబాబు గారే నాకు గురువు. రాష్ట్రం కోసం ముందుచూపుతో ఆయన తీసుకునే నిర్ణయాలకు ఆకర్షితురాలినై రాజకీయాల్లోకి వచ్చాను. చంద్రబాబు గారు తెచ్చిన సంస్కరణలను ఈరోజు పొరుగు రాష్ట్రాలు సైతం అనుసరిస్తున్నాయి. సామాన్య కార్యకర్త నుంచి మంత్రి వరకు ఆయన ఒకేవిధంగా చూస్తారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వాన్ని నేను బాబు గారి నుంచి నేర్చుకున్నా. అటువంటి విజనరీ లీడర్ నేతృత్వంలో పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

### టిడిపిలోనే బిసిలకు అగ్రతాంబూలం!

బిసిలంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు... బ్యాక్ బోన్ అని మాటల్లో కాకుండా చేతల్లో చూపుతున్న పార్టీ తెలుగుదేశం. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా బీసీ వ్యక్తి పల్లా శ్రీనివాసరావు గారిని నియమించారు. అలాగే బీసీ మహిళ అయిన నాతోపాటు మొత్తం 8మందికి చంద్రబాబు గారు కీలకమైన మంత్రి పదవులు ఇచ్చారు. పార్టీ తీసుకున్న ప్రతి నిర్ణయంలో బీసీలకు పెద్ద పీట వేయాలని యువనేత లోకేష్ ఎప్పుడూ చెబుతుంటారు. అన్న ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు, ఇవాళ లోకేశ్ బాబు వరకు బీసీలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే తెలుగుదేశం పార్టీ బిసిలకు పుట్టినిల్లు లాంటిది. ఉమ్మడి అనంతపురంజిల్లాలో అత్యంత వెనుకబడిన కురుబ సామాజిక వర్గం నుంచి వచ్చిన నన్ను బీసీ సంక్షేమం, చేనేత %డ% జౌళి శాఖల మంత్రిని చేశారు. కేవలం బిసిలకే కాకుండా మహిళలకు కూడా టిడిపిలో గౌరవం లభిస్తుందనడానికి నేనే నిదర్శనం.

### గతపాలనలో బిసిలకు నరకం చూపారు

అయిదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో బిసిలకు నరకం చూపించారు. జై జగన్ అనలేదని పల్నాడులో చంద్రయ్యను పీకకోసి అత్యంత కిరాతకంగా హత్యచేశారు. తన అక్కను ఎందుకు వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు రేపల్లెలో అమర్నాథ్ గౌడ్ అనే బాలుడ్ని పెట్రోలు పోసి కిరాతకంగా హతమార్చారు. ఇళ్లస్థలాల పేరుతో అక్రమాలను ప్రశ్నించినందుకు పొద్దుటూరులో నందం సుబ్బయ్యను హత్యచేశారు. ఆనాటి అరాచక పాలనలో మహిళలకు సైతం రక్షణ కరువైంది. రాయలసీమలో మొట్ట మొదటగా నన్నే టార్గెట్ చేశారు. ఆర్థిక మూలాలను దెబ్బకొట్టాలని చూశారు. నాపై మొత్తం 24 కేసులు పెట్టారు. మా ఆస్తులపై దాడికి ధ్వంసం చేశారు. నాపై సీబీఐ కేసులు పెట్టించారు. జగన్ చీకటిపాలన ఎమర్జెన్సీని తలపించింది. సమాజంలో అట్టగున ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలపై ఉక్కుపాదం మోపారు. ఆనాటి ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నించిన వారి గొంతునొక్కే ప్రయత్నం చేశారు. చంద్రబాబు గారి అండతో మేం ధైర్యంగా నిలబడ్డాం.






### బిసిలకు అండగా కూటమి ప్రభుత్వం

జగన్మోహన్‌రెడ్డి హయంలో బీసీ హాస్టల్స్ నిధుల్లేక కునారిల్లాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక బీసీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించాం. సంక్షేమ హాస్టల్స్ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. గతంలో పెండింగ్ పెట్టిన డైట్ బిల్లులను చెల్లించాం. కొత్తగా హాస్టల్స్ నిర్మిస్తున్నాం. బీసీ స్టడీ సర్కిల్ ద్వారా సివిల్ సర్వీస్ కోచింగ్ ఇస్తున్నాం. బీసీ భవన్ పూర్తి చేస్తున్నాం. మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణతో పాటు లక్ష కుట్టు మిషన్లు ఇస్తున్నాం. పాడి పరిశ్రమలు, ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ఆదరణ -2 పథకం ద్వారా కుల వృత్తుల వారికి ఆధునిక పరికరాలు ఇస్తున్నాం. ఇందులో సాంప్రదాయ కుల వృత్తులను ప్రోత్సహించడంతో పాటు వారికి మంచి ఉపాధి కల్పిస్తున్నాం.

### చంద్రబాబు కృషితో వలసల నివారణ

ఉమ్మడి అనంతపురం దేశంలోనే అత్యంత దుర్భిక్షప్రాంతం. గతంలో మా ప్రాంత ప్రజలు ఉపాధి కోసం మద్రాస్, బెంగళూరుకి వలసలు వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవి. చంద్రబాబు నాయుడు అవిశ్రాంత కృషితో ఈరోజు మా ప్రాంతంలో పరిస్థితులు మారాయి. కరువుసీమలో కార్లపంట పండించిన అపర భగీరథుడు ఆయన. అనంతపురానికి కియా, దాని అనుబంధ పరిశ్రమలతోపాటు రెన్యూ పవర్, రేమాండ్స్ వంటి పరిశ్రమలు వచ్చాయి. రెన్యుబుల్ ఎనర్జీరంగంలో పెట్టుబడులు వస్తున్నాయి. ఇప్పుడు మా యువత ఇక్కడే ఉపాధి పొందుతున్నారు. స్వంత గ్రామాల్లోనే ఉద్యోగం చేస్తూ తల్లిదండ్రులకు అండగా నిలుస్తున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్స్ ద్వారా నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. కంపెనీల రాకతో ఇక్కడ భూముల ధరలు పెరిగాయి. ఎకో సిస్టమ్ బాగా అభివృద్ధి చెందింది. సీమలో చివరి ప్రాంతమైన మడకశిర వరకు హంద్రీనీవా ద్వారా సాగునీరు అందుతోంది. అనంతపురం జిల్లాను హార్టీ కల్చర్ హబ్ గా మారుతోంది.

### పెనుగొండకు సాగు,తాగునీరు అందిస్తున్నాం

పెనుగొండ నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతం. చంద్రబాబు నాయుడు నాలుగోసారి సిఎం అయ్యాక సమర్థవంతమైన ప్రాజెక్టుల నిర్వహణ ద్వారా ప్రతీ ఎకరాకి సాగు నీరు అందిస్తున్నాం. గతంలో బాబు గారు సిఎంగా ఉన్నపుడు 2014 -19 నడుమ గోరంట్ల తాగునీటి ప్రాజెక్టు ప్రారంభించాం. దీని ద్వారా గోరంట్లతో పాటు మత్తూరు, లేపాక్షి ప్రాంతాలు లబ్దిపొందుతున్నాయి. జగన్ హయాంలో నిర్వహణలేకపోవడంతో చెరువుల్లో నీళ్లు లేక రైతులు ఇబ్బందిపడ్డారు. నేడు ప్రతీ చెరువు నిండుకుండలా ఉంది. గ్రామీణా ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్లు అభివృద్ధి చేశాం. తల్లికి వందనం పథకం 98 శాతం మందికి అందించగలిగాం. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు సాయం అందించాం. హౌసింగ్, కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయి. వాటిని త్వరలోనే మంజూరు చేస్తాం. నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 2 సబ్ స్టేషన్లు పూర్తి చేశాం. మరో 3 సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నాం. ప్రతీ గ్రామంలో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. చంద్రబాబు గారి ఆశీస్సులతో పెనుగొండ నియోజకవర్గాన్ని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కష్టపడుతున్నాను.







# మీకు యోగి ట్రీట్‌మెంటే కరెక్ట్

- అంతుచూస్తాం.. జైల్లో పెడతామని బెదిరిస్తున్నారు
- చిన్న పిల్లల మధ్య చిచ్చు పెడుతున్నారు
- అన్నం తినేవాడు ఎవడైనా ఇలా చేస్తాడా?
- ఇలాంటి పనులు చేసే వారికి సిగ్గుండాలి
- హద్దులు దాటి మాట్లాడితే మీ పరిస్థితి ఏంటి?
- అమరజీవి జలధార శంకుస్థాపనలో పవన్‌కళ్యాణ్



నిడదవోలు(చైతన్యరథం): మళ్లీ మేము అధికారంలోకి వస్తాం.. మీ అంతు చూస్తామని కొంతమంది వైసీపీ నాయకులు బహిరం గంగా బెదిరిస్తున్నారు..పనులు చేసే కాంట్రాక్టర్లను జైల్లో పెడతా మంటున్నారు..వారందరికీ ఒకటే చెబుతున్నాం.. మీకు యోగి ఆదిత్యనాథ్ ట్రీట్‌మెంటే కరెక్ట్..బెదిరింపులకు దిగే కిరాయి రౌడీల కు ప్రభుత్వం బలమైన పొలిటికల్ నిర్ణయం తీసుకుంటే మీ పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు చేయడం చాలా సహజం. ఆ విమర్శలు నిర్మాణాత్మకమైన విమర్శలుగా ఉండాలి.. గీతదాటి మాట్లాడతాం అంటే చేతిలో గీతలు మాయమయ్యేలా చేస్తాం. కొంతమంది నాయకులు ఎంత దిగజారి రాజకీయాలు చేస్తున్నారంటే పిఠాపురంలో చిన్న పిల్లల మధ్య సామాజికవర్గాల పేరిట చిచ్చు పెట్టారు. పిల్లలకు కులాలు అంతగట్టడం సరికాదు.. ఇది రాజకీయం అనిపించుకోదు. అన్నం తినేవాడు ఎవడైనా ఇలా చేస్తాడా? రాజకీయం చేయడానికి వేరే దారులే లేవా? ఇలాంటి పనులు చేసే వారికి సిగ్గుండాలి అని ధ్వజమెత్తారు. తూర్పుగోదా వరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలిలో "అమరజీవి జలధార" శంకుస్థాపన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి జలధార" ద్వారా చేపట్టిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు జిల్లాల పరిధిలో రూ. 7,910 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఈ ప్రాజెక్టుల ద్వారా వచ్చే 35 ఏళ్లలో రూ.1.21 కోట్ల మంది దాహార్తి తీర్చాలని సంకల్పించాం. ముఖ్యంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో తీరప్రాంతం వెంబడి నివసించే మత్స్యకార సోదరులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఎక్కువ శాతం తీర ప్రాంతాలను కలిపేలా ప్రాజెక్టుకు రూపకల్పన చేశాం. 2027 నాటికి పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళు తున్నామని తెలిపారు.

### తెలుగుజాతి కోసం కూటమిగా ఏకమయ్యాం

తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం అమరుడైన పొట్టి శ్రీరాము లును సదా స్మరించుకోవాలనే ఉద్దేశంతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు "అమరజీవి జలధార"గా నామకరణం చేశాం. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో భూగర్భ జలాలు కలుషితమైపోయాయి. స్వచ్ఛమైన తాగు నీరు కావాలంటే డబ్బు పోసి కొనుక్కోవాల్సిన దుస్థితి వచ్చింది. రాష్ట్ర భవిష్యత్తు కోసం నేను తగ్గాను కనుకే పల్లెపండగ 1.0 కార్యక్రమం చేయగలిగాం. 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేయగలిగాం. లక్ష ఫామ్ పాండ్లు, 22,500 మినీ గోకులాలు నిర్మించగలిగాం. 10 వేల ఎకరాల ఉద్యానవన పంటలకు చేయూత ఇవ్వగలిగాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కార ణంగా 2024లో జల్ జీవన్ మిషన్ గడువు ముగిసేనాటికి ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ఉపయోగపడాల్సిన వేల కోట్ల నిధులు నిరుపయోగంగా మిగిలిపోయాయి. పథకం గడువు ముగియడంతో ఆ నిధులు మురిగిపోయాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, తాను ఢిల్లీ వెళ్లి కేంద్రంలో ఉన్న పెద్దలతో చర్చించి జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు గడువు పొడిగించేందుకు ఒప్పించాం. ఈ రోజు రాష్ట్రానికి ఇన్ని వేల కోట్లు తీసుకువస్తున్నామంటే దానికి కారణం ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన సంపూర్ణ సహకారంతో చంద్రబాబు అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ల గలుగుతున్నాం. రోడ్ల నిర్మాణంలో, అమరజీవి జలధార కార్యక్ర మం ద్వారా జరుగుతున్న పనుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలుగు వారికి ఉనికి ఇచ్చిన నాయకుడు పొట్టి రాములు..తెలుగుజాతి అని సగర్వంగా చెప్పుకునేలా చేసిన వ్యక్తి..నాయకులకు కులం అంటగ ట్టొద్దు..మహానుభావుల స్ఫూర్తిని నేటి తరం, భవిష్యత్ తరాలు గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్రానికి మంచి జరగాలనే అన్ని విషయాల్లో తగ్గాను. గోదావరి నది పారుతున్నా కూడా ఇక్కడి వాసులకు మంచి నీరు లేకపోవడం బాధాకరం.. అందుకే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. యోగి ఆదిత్యనాథ్ తరహా విధానాలు అవలంభిస్తే అన్ని సర్దుకుంటాయని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో చెత్త వాగుడు వాగితే చూస్తూ ఊరుకోమని అన్నారు. సమాజం, రాష్ట్రం, ప్రజల మీద కమిట్మెంట్‌తో ఉన్నాం. చనిపోయే ముందు చాలా మంది తాట తీసే పోతా..ధైర్యం లేని సమాజం, నాయకులెందుకు.. అమరజీవి జలధార ఒక్క కులానికి సంబంధించిన ప్రాజెక్ట్ కాదు..ఇది అందరిదీ. 2027 నాటికి ప్రాజెక్ట్ పూర్తి చేసి తీరుతామని తెలిపారు.

## వివేకానంద ఆశయాలతో ముందుకు సాగాలి



- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- యువజనోత్సవాల ముగింపు కార్యక్రమం

గుంటూరు(చైతన్యరథం): స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో గుంటూ రు కేఎల్ యూనివర్సిటీలో మూడురోజుల పాటు నిర్వహించిన 'యువ కార్యక్రమం' ముగింపులో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొ న్నారు. ఆంధ్ర యువ సంకల్ప్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన యువతకు మంత్రి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వివేకానంద ఆశయాలతో యువత ముం దుకుసాగాలని పిలుపునిచ్చారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగిస్తూ, భారతదేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, రానున్న కాలంలో ప్రపంచాన్ని శాసించే శక్తి దేశ యువతదేనని పేర్కొన్నారు. యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేం దుకు ఇలాంటి స్ఫూర్తిదాయక కార్యక్రమాలు ఎంతో అవసరమని, ఇవి ఒక్కరోజుకే పరిమితం కాకుండా నిరంతరంగా కొనసాగాలని సూచించారు. రానున్న రోజుల్లో యువత నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అండదండలు అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని నిర్మాణాన్ని చేపట్టి రాష్ట్రాభివృద్ధికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం అభివృద్ధికి నిదర్శనమని, రాజధానిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం జరగనుందని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రానికి కంపెనీల రాకతో ఆ లక్ష్యాన్ని తప్పక సాకారం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ కమిషనర్ ఎస్. భరణి, కేఎల్ యూనివర్సిటీ డైరెక్టర్ సాయివిజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ రహితంగా బనగానపల్లె

- పరిసరాల పరిశుభ్రత కోసమే స్వచ్ఛాంధ్ర
- ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



బనగానపల్లె(చైతన్యరథం): మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లెలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మం జరిగింది. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పరిసరాలను పరిశీలించిన మంత్రి స్థానిక ప్రజలు, అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. అనంతరం స్థానికంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ స్టాళ్లు.. డ్వాక్రా సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్లను పరిశీలించారు. ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రాన్ని మార్చాలన్న ఆలోచనలో భాగంగా.. బనగా నపల్లెను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు కంకణం కట్టుకుని పనిచేస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర.. వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పర్యావరణ విధ్వంసాన్ని తగ్గించి ప్రకృతిని పర్యవేక్షించేందుకు ఈ కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. ప్రజల్లో ప్లాస్టిక్, పారిశుధ్యంపై మరింత అవ గాహన పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళు తున్నాం. వ్యర్థాలను రీసైక్లింగ్ ద్వారా పునర్వినియోగించవచ్చు. ప్లాస్టిక్ ఫ్రీ బనగానపల్లి లక్ష్యంగా ఏడాదికాలంగా తన సతీమణి బీసీ ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు. మంచి గాలి, వాతావరణం కోసం బనగానపల్లి వ్యాప్తంగా చెట్లను నాటడం జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్లాస్టిక్‌పై సమాజంలో మరింత అవగాహన తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విషయంలో విద్యార్థులు తమ తల్లిదండ్రుల్లో సైతం అవగాహన కల్పించాలని సూచించారు.

# ఇంధన పరిరక్షణలో మొదటి స్థానం

- కర్బన రహిత రాష్ట్రంగా తయారుచేయడమే లక్ష్యం
- ప్రతి గ్రామంలో సోలార్ రూఫ్‌టాప్‌తో ఎనర్జీ ఆదా
- మున్సిపాలిటీలలో గ్రీన్ బిల్డింగ్ కోడ్ కూడా తీసుకొచ్చాం
- ఇంధన పరిరక్షణ మిషన్ చైర్మన్, సీఎస్ విజయానంద్




విజయవాడ(చైతన్యరథం): కర్బన రహితంగా రాష్ట్రాన్ని తయా రు చేయడానికి ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఏపీ ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీ ఎమ్) చైర్మన్ కె.విజయానంద్ పేర్కొన్నారు. స్థానిక వివంతా హెూటల్‌లో శనివారం ఎనర్జీ కన్జర్వేషన్ వీక్ వాలిడిక్టరీ కార్యక్ర మం- 2025 స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డ్స్ సెర్మనీ, షార్ట్ వీడి యో కాంపిటిషన్ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా పాల్గొన్నారు. రాష్ట్రం ఇంధన పరిరక్షణలో గత నాలుగేళ్లుగా దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తోందని, భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధిస్తుందని ఆశిస్తున్నామన్నారు. 2015లో హుదూద్ తుఫాన్ తర్వాత వైజాగ్ నగరంలోని స్ట్రీట్‌లైట్లన్నింటినీ ఎల్ఈడీ లైట్లుగా మార్చామని, దీనివల్ల దాదాపు 45 శాతం వరకు ఇంధన పొదుపు సాధ్యమైందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ లైన బీఈఈ(బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ), ఈఈఎస్ఎల్ (ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్) భాగస్వామ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2 కోట్లకు పైగా ఇళ్లలో ఎల్ఈడీ బల్బులను పంపిణీ చేశామని, దీనివల్ల 30% విద్యుత్ ఆదా అయిందని చెప్పా రు. ఫ్రిక్షన్ లేని ఎనర్జీ ఎఫిషియంట్ అగ్రికల్చర్ మోటార్లను ప్రవేశపెట్టడం ద్వారా వ్యవసాయ రంగంలో ఇంధన పొదుపును ప్రోత్సహించామన్నారు. ఇండస్ట్రీలలో 'పెర్ఫార్మెన్స్ అచీవ్ అండ్ ట్రేడ్' (ప్యాట్) స్కీమ్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. మున్సిపల్ యాక్ట్‌లో మార్పులు చేసి కొత్త భవనాల కు ప్లాన్ శాంక్షన్ కావాలంటే తప్పనిసరిగా ఎనర్జీ ఎఫిషియంట్ ఎక్విప్‌మెంట్ వాడాలనే నిబంధనను (గ్రీన్ బిల్డింగ్ కోడ్) తీసుకు వచ్చామని, ఇప్పటికే దాదాపు 2000 నుంచి 3000 భవనాలను గ్రీన్ బిల్డింగ్స్‌గా గుర్తించామన్నారు. రాష్ట్రంలో గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ తగ్గించి నెట్ కార్బన్ జీరో చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యంలో భాగంగా రాష్ట్రాన్ని కర్బన రహితంగా నెట్ జీరో కార్బన్‌గా చేయాలన్నదే ముఖ్యఉద్దేశమన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో ఎక్కువగా మనం ఈ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీస్‌ను ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో సోలార్ రూఫ్ ప్రోత్సహించడం వల్ల ఎనర్జీని ఆదా చేయడం, ట్రాన్స్‌మిషన్ లాసెస్ తగ్గించడం చేయొవచ్చన్నారు. గ్రీన్ ఎనర్జీ పాలసీ కూడా తీసుకురావడం జరిగిందని వివరిస్తూ ఇందులో భాగంగా రానున్న 5 సంవత్సరాల్లో 160 గిగావాట్ల లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఇప్పటికే దాదాపు ఒక 100 గిగావాట్ల వరకు మనం వివిధ రంగాల్లో సాధించేందుకు అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించామన్నారు. పాఠశాలల్లో విద్యార్థి దశ నుంచే ఇంధన పొదుపుపై అవగాహన కల్పించేందుకు 1600 వరకు మనం ఎనర్జీ లిటరసీ క్లబ్స్ అని ఏర్పాటు చేసామన్నారు. ఏపీసీపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.పుల్లారెడ్డి మాట్లాడుతూ ఇంధన పరిరక్షణ అవార్డులు గెలుచుకున్న సంస్థల కు, షార్ట్ వీడియో పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేయడం అంటే రెండు యూనిట్లు ఉత్పత్తి చేసినట్లే అన్నారు. విద్యుత్‌ను ఆదా చేసేందుకు రెండు జిల్లాల్లో వీధి లైట్లను రిమోట్ సహా యంతో ఎప్పుడైనా ఆన్, ఆఫ్ చేసే సౌకర్యం ప్రారంభించామని త్వరలో అన్ని జిల్లాలకు విస్తరించి ఇంధనాన్ని ఆదా చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్కో సీఈవో, ఏపీఎస్ఈ సీఎంఎస్ నాగలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం ఇండస్ట్రీస్, సిమెంట్, ఫార్మా, బిల్డింగ్స్ కేటగిరీ, హెూటల్స్ కేటగిరి, ఆర్టీసీ డిపోలు, బస్టాండ్‌లు, ఇనిస్టి ట్యూషన్ కేటగిరీలలో అవార్డులు, స్కూల్ పిల్లలకు షార్ట్ వీడియో కాంపిటిషేన్స్‌లో కన్సోలేషన్ బహుమతు లను ప్రదానం చేశారు. మొదటి బహుమతి కింద రూ.20,000, రెండో బహుమతి రూ.10,000, మూడో బహుమతిగా రూ. 5,000 అందజేశారు.

## పరిశుభ్రత దినచర్యలో భాగం కావాలి



- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంతో మెరుగైన ఫలితాలు
- గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

నూజివీడు(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు గతం కన్నా తగ్గాయని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. మోర్సపూడి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలు, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లా డుతూ వ్యాధులకు మూలం అపరిశుభ్ర వాతావరణం. ప్రజలంతా శుభ్రం పాటించకపోవడం. రాష్ట్ర ప్రభుత్వం ఏటా సుమారు. రూ.30 వేల కోట్ల రూపాయలకు పైగా ప్రజారోగ్య పరిరక్షణకు ఖర్చు చేస్తుంది. వ్యాధుల మూలంగా ప్రజలు ఆర్థికంగా నష్టపోవ డమే కాక శారీరకంగా కూడా బలహీనులవుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాధులు వచ్చిన తరవాత చికిత్స కన్నా వ్యాధులు రాకుండా నివారణకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. అందుకే ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలలో పరిశుభ్రతపై అగాగహన, తీసుకువస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల పిలుపుమేరకు ప్రతి నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ చేపడుతున్నారని వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మంతో రాష్ట్రంలో ప్రస్తుత కాలంలో సీజనల్ వ్యాధులు గతంలో కన్నా తక్కువగా నమోదయ్యాయని, ఇది ఒక మంచి శుభ పరిణా మమన్నారు. పరిసరాల అపరిశుభ్రం, డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ కారణంగా దోమలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంల తహశీల్దార్ భద్రు, మండల అభి వృద్ధి అధికారి, మండల పార్టీ అధ్యక్షుడు వాసు, నాని, ఆది, రాము, కిషోర్, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విధాన నిర్ణయాలను ప్రజలకు చేరవేయాలి

- జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం దోహదం
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్
- గ్రామీణ విలేకరులకు పునశ్చరణ తరగతులు
- పాల్గొన్న ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి



విజయవాడ(చైతన్యరథం): ప్రభుత్వం తీసుకునే విధాన పర నిర్ణయాలను మీడియా సరైన అవగాహనతో ప్రజలకు చేరవే యా లని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచం ద్రపురం వీఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఆడిటోరియం సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమైన జిల్లా గ్రామీణ విలేకరుల పునశ్చరణ తరగతుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్మికుల పనివేళలపై తీసుకున్న నిర్ణయాలు వారి సంక్షేమానికి దోహదపడతాయని మంత్రి వ్యాఖ్యానించారు.

కార్మికుల పనివేళలు వారికి కుటుంబంతో గడిపే సమయాన్ని, అధిక వేతనాన్ని అందుబాటులోకి తెస్తాయన్నారు. జర్నలిస్టులు కూడా కార్మికులే అని మంత్రి పేర్కొన్నారు. అయితే వీరు అన్ని పరిస్థితు ల్లోనూ పనిచేయడానికి సిద్ధపడే ప్రత్యేక కార్మికులని అన్నారు. అవినీతిని వెలుగులోకి తెచ్చే క్రమంలో పాత్రికేయులు పలురకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని అభిప్రాయపడ్డారు. వ్యక్తిగతంగా తనపై వచ్చే వార్తలు తమ పరిస్థితులు, అభిప్రాయాలు చక్కది ద్దుకునేందుకు ఒక మార్గంగా భావిస్తామని చెప్పారు.

### ప్రజల హక్కులను కాపాడేలా పనిచేయాలి

ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్‌కుమార్ మాట్లాడుతూ సాధారణ పౌరులకు సమానంగానే పాత్రికేయులకు "స్వేచ్ఛ" ఉంటుందని గమనించాలని సూచించారు. ప్రజల హక్కులను కాపాడే రీతిలో పాత్రికేయులు తమ భావప్రకటన స్వేచ్ఛను విని యోగించాలని అన్నారు. రాసే అంశంపై అవగాహనతో పాటు క్లుప్తంగా రాయడం అలవర్చుకోవాలని సూచించారు. "చందమా మ" మాస పత్రికలో కథలను క్లుప్తీకరణకు మంచి ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆలపాటి సురేశ్‌కుమార్‌ను సత్కరించారు. ఆర్డీవో డి.అఖిల మాట్లాడుతూ వివిధ అంశాలపై పత్రికా కథనాలు ద్వారా తాము పరిజ్ఞానాన్ని పెంచుకోగలిగామని పేర్కొన్నారు. విలేకరులకు పునశ్చరణ తరగతులు నిర్వహించడం మంచి కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో "సత్యం ఫౌండేష న్" అధ్యక్షుడు వాసంశెట్టి సత్యం, జర్నలిస్టుల యూనియన్ నాయ కులు స్వాతి ప్రసాద్, విలేకరులు పాల్గొన్నారు. తొలిరోజు పునశ్చ రణ తరగతుల్లో సీనియర్ జర్నలిస్టులు పెద్దాడ నవీన్ "సంక్షోభం నుంచి స్వావలంబన వైపు" అంశంపై, డి.సోమసుందర్ "గ్రామీణ వార్తలు- కథనాలు అంశంపై, విజయకుమార్ కుర్రా "కృత్రిమ మేధ" అంశంపై పునశ్చరణ తరగతులు నిర్వహించారు.

# జెన్ జెడ్‌గా విట్ సబ్ పోస్టాఫీస్

- ప్రారంభించిన కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని
- సేవా కేంద్రాలుగా మార్చడం లక్ష్యమని వెల్లడి



గుంటూరు(చైతన్యరథం): గుంటూరు పోస్టల్ డివిజన్‌లో విట్ సబ్ పోస్ట్ ఆఫీస్‌ను ఆధునికీకరణ చేసి జెన్ జెడ్ పోస్ట్ ఆఫీస్‌గా మార్చడం జరిగింది. ఈ పోస్ట్ ఆఫీస్‌ను శనివారం కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విట్ యూనివర్సిటీ క్యాంపస్‌లో ప్రారంభించారు. జెన్ జెడ్ పోస్ట్ ఆఫీస్‌లు సంప్రదాయ పోస్టల్ కార్యాలయాలను యువత కేంద్రంగా, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన సేవా కేంద్రాలుగా మార్చ డం లక్ష్యంగా రూపొందించడం జరిగింది. సులభంగా అందుబా టులో ఉండే విధంగా విద్యార్థులకు అనుకూలమైన ప్రజా సేవలను అందించడమే లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. సాంకేతికత ఆధారిత, వినియోగదారుడి కేంద్రీకృత పరిష్కారాలను స్వీకరిం చడం ద్వారా యువతలో మారుతున్న అవసరాలు, ఆశయాలకు అనుగుణంగా పోస్టల్ సేవలను అందుబాటులోకి తేవడం జరు గుతుంది. జెన్ జెడ్ పోస్టాఫీస్‌ను ప్రత్యేకంగా జనరేషన్ జెడ్ యువత అవసరాలు, ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని రూపొం దించారు. ఇందులో ఆధునిక వాతావరణం, డిజిటల్ చెల్లింపు సదుపాయాలు, సరళీకృత సేవల అందింపు విధానాలు, ఒకే చోట పోస్టల్, బ్యాంకింగ్, బీమా సేవలను సమగ్రంగా పొందే అవకాశం ఉంటుంది. రైల్వే తర్వాత అత్యధికంగా పోస్టల్ శాఖలో 4.50 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. వారిని సమర్థవంతంగా ఉపయోగించుకుంటే దేశంలోనే పటిష్టమైన శాఖగా పోస్టల్ నిలుస్తుంది. సాంకేతికత సాయంతో ప్రైవేట్ కొరియర్ సర్వీసులు కు దీటుగా పోస్టాఫీసులను తయారు చేస్తున్నామని తెలిపారు. మార్కెటింగ్ కోసం ఓ నిపుణుడిని, ప్రత్యేక అధికారిని నియ మించాం. మానవ వనరులను సక్రమంగా వాడుకోవడంపై దృష్టి సారించామని తెలిపారు. రాష్ట్రంలో మూడు జెన్ జెడ్ పోస్టాఫీసు లు ఏర్పాటు చేశాం. దేశ వ్యాప్తంగా దాదాపు 50 జెన్ జెడ్ పోస్టాఫీసులు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఏపీ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ బి.పి.శ్రీదేవి, విట్ వైస్ ఛాన్సలర్ పి.అరుల్ మాజీవర్మన్, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, విట్ రిజిస్ట్రార్ ఎం.జగదీష్ చంద్ర, విజయవాడ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ వి.ఉపేందర్, పోస్టల్ సూపరింటెండెంట్ మధుర వాణి, పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ డ్రామా

- పీపీపీ విధానంపై జగన్‌రెడ్డికి అవగాహనే లేదు
- మెడికల్ కళాశాలలపై అనవసర రాద్ధాంతం
- గవర్నర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేదేమి?
- అబద్ధాలకు ప్యాంటు, షర్టు వేస్తే అది ఆయనే
- 107, 108 జీవోలపై చర్చకు మీరు సిద్ధమా?
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు



తిరుపతి(చైతన్యరథం): కోటి సంతకాల సేకరణ ఒక డ్రామా.. పీపీపీ విధానంపై జగన్‌రెడ్డికి అవగాహనే లేదని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఇప్పుడు జగన్‌రెడ్డి చెబుతున్నట్లు మొత్తం 17 మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధ్వర్యంలో మాత్రమే కడుతున్నారని డప్పు వేసుకుంటున్నారు కదా? జీవో నెంబర్లు 107, 108 తెచ్చింది జగన్‌రెడ్డే కదా? మరి సదరు మెడికల్ కాలేజీలు కూడా ప్రభుత్వం కడుతు న్నప్పుడు, వాటిలో ఉన్న సీట్లు అయితే కేంద్ర కోటా (ఆల్ ఇండి యా కోటా) లేకపోతే రాష్ట్రం కోటా, అనగా మిగిలిన సీట్లు మొత్తం రాష్ట్రంలో ఎంసెట్‌లో వచ్చిన ర్యాంకుల ప్రకారం ఇవ్వాలి కదా? అంటే 15 సీట్లు అఖిల భారతస్థాయిలో ఇచ్చిన తరువాత, మిగి లిన 85 సీట్లు పేదలకు, అర్హులైన విద్యార్థులకు మాత్రమే ఇవ్వా లి. అది కూడా కేవలం సంవత్సరానికి రూ.15,000 ఫీజు మాత్రమే చెల్లించాలి కదా? మరి 85 శాతం మిగిలిన సీట్లలో 50 శాతం జనరల్ కేటగిరీ కింద, 35 శాతం సెల్ఫ్ ఫైనాన్స్ కోటా, 15 శాతం ఎన్ఆర్ఐ కోటా కింద రూ.15,000 వేలు ఉండా లి..అయితే మీ ప్రభుత్వంలో రూ.12,00,000, రూ.20,00,000 ఫీజు ఎందుకు నిర్దేశించారు? అని ప్రశ్నించారు. అఖిల భారత స్థాయిలో సీట్లు పోయిన తరువాత మిగిలిన మొత్తం 85 సీట్లు పేదలకు, అర్హులకు మాత్రమే కదా ఇవ్వాలి? ఎందుకు అంటే వాటికి ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేస్తున్నారు.. ప్రైవేట్ సంస్థలు లేవు కాబట్టి.మరి సెల్ఫ్ ఫైనాన్స్ కోటా ఎందుకు? అంతకన్నా ఘోరం ఏమిటంటే, ఎన్ఆర్ఐ కోటా పెట్టి సీట్లు అమ్ముకోవడానికి అను గుణంగా జీవోలు ఇచ్చారు? మొత్తం సీట్లు పేదలకు కేటాయిస్తే జగన్‌రెడ్డి పేదల కోసం ఎంతో కష్టపడ్డాడు అని భుజకీర్తులు వచ్చేవి కదా? అంటే మనం చేస్తే ఆది సంసారం, ఎదుటివారు చేస్తే వ్యభిచారం ఎలా అవుతుంది? మీరు తెచ్చిన జీవోల ప్రకారం 100లో 15 + 43 = 58 సీట్లు మెరిట్ ప్రకారం ఇస్తున్నారు. మిగిలిన 42 సీట్లు జగన్‌రెడ్డి తెచ్చిన జీవోల ప్రకారం అమ్ము కోవటమే కదా? అంటే పేదలకు 100లో 42 సీట్లు దూరం చేయడమే కదా? అని ప్రశ్నించారు. 100 సీట్లలో 42 సీట్లు అమ్మకానికి పెట్టటం ప్రైవేటీకరణ అంటారా, లేక ప్రభుత్వం అమ్ముకోవడం అంటారా? ఇంత చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యారు? దీనికి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. లేదంటే సదరు జీవోలు కూడా నిజం కాదు..తమ ప్రభుత్వం తెచ్చినవి కాదు, ఫేక్ అంటారా జగన్‌రెడ్డి? జీవోలు 107, 108పై చర్చకు మేము సిద్ధం. వైసీపీ హయాంలో 17 మెడికల్ కళాశాలలలో వంద శాతం ఫ్రీ సీట్లు ఇచ్చామని జగన్ అబద్ధాలు చెబుతున్నాడు. ఎయిడెడ్ కళాశాలలను జగన్ అమ్మాలను కున్నాడు. వైసీపీ ముఖ్య నేతలందరూ పక్క రా(ష్ట్రాలకు వెళ్లి ఆపరేషన్లు చేసుకునే దుస్థితికి తీసుకువచ్చింది జగన్..బొత్స ప్రెస్ మీట్ అర్థం చేసుకోవచ్చు.. కానీ జగన్ ఏం మాట్లాడుతున్నాడో ఎవరికీ అర్థం కావడం లేదు. జగన్ ప్యాలెస్‌ను కట్టుకోవడానికి బదులు మెడికల్ కాలేజీని కట్టి ఉండొచ్చు. ప్రధాని హాజరైన యోగాను కూడా జగన్ విమర్శించ డం కరెక్ట్ కాదు. వైసీపీ హయాంలో ఆడుదాం -ఆంధ్రా పేరుతో కోట్ల రూపాయలు దోచేశారు. జగన్ వీకెండ్ పాలిటిక్స్ మాను కుని బెంగుళూరులోనే ఉంటే బాగుంటుం దని హితవుపలికారు.

## నేడు రాష్ట్రవ్యాప్తంగా 'చుక్కల మందు'

- కాకినాడలో ప్రారంభించనున్న మంత్రి సత్యకుమార్
- 54 లక్షలమందికి పల్స్ చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు
- జిల్లాలకు చేరిన 98,99,300 డోస్‌లు
- పర్యవేక్షకులుగా జిల్లాలకు నోడల్ ఆఫీసర్ల నియామకం
- ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడి

అమరావతి (చైతన్య రథం): నేడు పల్స్ పోలియో నిర్వహణకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి వీరపాండియన్ ప్రకటనలో వెల్లడించారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కాకినాడ పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఐదేళ్లలోపు పిల్లల్లందరికీ పోలియో చుక్కల్ని తప్పకుండా వేయించాలన్న కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 54,07,663 మంది ఐదేళ్లలోపు పిల్లలకు 38,267 బూత్‌లలో పోలియో చుక్కలు వేసేందుకు కేంద్రం అందజేసిన 98,99,300 డోస్‌లను ఇప్పటికే అన్ని జిల్లాలకు పంపించామన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు అన్ని జిల్లాలకు నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు.

**పల్స్ పోలియోను విజయవంతం చేయాలి: ఆరోగ్యమంత్రి**

నేడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలన్నారు. వైద్య శాఖ అధికారులు, సిబ్బందికి సహకరించాలన్నారు.

2014 మార్చినాటికి భారత్ పోలియోరహిత దేశంగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకటించింది. అయితే పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల్లో ఇంకా పిల్లలపై వైల్డ్ పోలియో వైరస్ వ్యాప్తి ప్రభావం ఉండొచ్చన్న ఉద్దేశంతో ప్రపంచవ్యాప్తంగా దీని నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆఫ్ఘనిస్తాన్ నుంచి ఈ వైరస్ అక్టోబర్ 2025లో జర్మనీకి వ్యాప్తిచెందింది. ఇక మన రాష్ట్రం విషయానికొస్తే 2008 జులైలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో చివరి పోలియో కేసు నమోదైంది. భారత్‌ను పోలియోరహిత దేశంగా తీర్చిదిద్దేందుకు ఇండియా ఎక్స్‌పెర్ట్ అడ్వయిజరీ గ్రూప్ చేసిన సిఫారసుల మేరకు 1995నుంచి నేషనల్ ఇమ్మ్యునైజేషన్ డే (పల్స్‌పోలియో దినం) కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.

**పల్స్ పోలియో రోజున అదనంగా ఒక డోస్**

మామూలుగా జరిగే ఇమ్మ్యునైజేషన్ ప్రోగ్రాంలో భాగంగా 5ఏళ్లలోపు పిల్లలందరికీ (పుట్టగానే, 6 వారాలకు, 10 వారాలకు, 14 వారాలకు, 16 నెలలకు) 5 డోస్‌ల పోలియో (ఓపీవీ) చుక్కల్ని వేస్తారు. పల్స్ పోలియో రోజున అదనంగా ఒక డోస్ (2 చుక్కలు) వేస్తారు. 21న పోలియో దినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బూత్ స్థాయిలో (ఎఎన్ఎం, ఆశా వర్కర్, అంగన్వాడీ వర్కర్, స్టాఫ్ నర్సుల బృందం) పిల్లలకు పోలియో చుక్కల్ని వేస్తారు. ఆరోజు పలు కారణాలవల్ల పోలియో చుక్కలు వేసుకోలేకపోయిన పిల్లలకు తిరిగి ఈనెల 22, 23 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి 76,534 బృందాలు పరిశీలిస్తాయి. 1704 మెడికల్ అధికారులు, 39,494 ఇతరులు (ఫార్మసిస్టులు, నర్సింగ్ విద్యార్థులు, ఇతర సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు), 4206 మంది పర్యవేక్షకులు నేషనల్ ఇమ్మ్యునైజేషన్ డే కార్యక్రమంలో పాల్గొంటారు. 22, 23 తేదీల్లో ఇంటింటికీ 76,534 బృందాలు పలు ప్రాంతాల్లో తిరిగి పరిశీలించేందుకు మొబైల్ బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతి మొబైల్ బృందంలో ఒక మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇద్దరు సభ్యులుంటారు. ఈనెల 21 నుండి 23 వరకు మొబైల్ బృందాలు పర్యటిస్తాయి.



## అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెలో ప్రజల నుంచి అర్జీలు**



బనగానపల్లె(చైతన్యరథం): ఎంపీడీవో కార్యాలయంలో శనివారం అంగన్వాడీ టీచర్లకు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి 5జీ స్మార్ట్ మొబైల్ ఫోన్‌లను అందజేశారు. అంగన్వాడీకి వచ్చే చిన్నారుల సమాచారం మొబైల్ యాప్‌లో అప్లోడ్ చేసేందుకు కూటమి ప్రభుత్వం వాటిని అందజేస్తుందని, సాంకేతిక టెక్నాలజీని వినియోగించు కుని ప్రజలకు అంగన్వాడీ సేవలు మరింత చేరువచేయాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సకాలంలో సేవలు అందించాలని ఈ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు చిన్నారులు విషయం లో మరింత బాధ్యతగా వ్యవహరించా లని సూచించారు.

ఏదైనా సమస్య పరిష్కారం కానప్పుడు ఆయా అంశా లను నా దృష్టికి తీసుకురావాలని అధి కారులకు సూచించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి వినతులను సాధ్య మైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశిం చారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో కూడా అర్జీలు స్వీకరించారు.

## విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతే లక్ష్యం




- ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించుకోవాలి
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- పొన్నలూరులో ముస్తాబు కార్యక్రమం ప్రారంభం

ఒంగోలు(చైతన్యరథం): విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతే లక్ష్యంగా ప్రకాశం జిల్లాలో నేటి నుంచి 'ముస్తాబు' కార్య క్రమాన్ని ప్రారంభించినట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుతో కలసి 'ముస్తాబు' కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులతో మాట్లాడుతూ పిల్లలలో వ్యక్తిగత శుభ్రత,ఆరోగ్యంపట్ల అవగాహన కల్పించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్తాబు కార్యక్రమాన్ని అన్నిపాఠశాలలు, వసతిగృహాల్లో అమలు చేయాలని సూచిం చడం జరిగిందన్నారు. అందులో భాగం గానే ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింద న్నారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత ఆరోగ్య పరిశుభ్రత పాటించాలని, వ్యక్తిగత పరిశు భ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులకు పరి శుభ్రతపై విద్యార్థులు అవగాహన కల్పిం చాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు మన చుట్టూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకుందామని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మంత్రి మొక్కలు నాటారు. అనంతరం జల సురక్ష మాసంలో భాగంగా పాఠశాల ఆవరణలో గల వాటర్ ట్యాంక్‌ను సందర్శించి వాటర్ ట్యాంక్ క్లీనింగ్ వివరాలను పరిశీలించి సంబంధిత అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

### రాష్ట్రంపై ద్వేషం, యువతపై విద్వేషంతోనే

# జగన్‌రెడ్డి ఐటీ కంపెనీలను అడ్డుకుంటున్నారు

- టీసీఎస్, కాగ్నిజెంట్‌లపైనా కోర్టులకు వెళుతూ విషప్రచారం
- విశాఖ, ఉత్తరాంధ్ర భవితకు చంద్రబాబు పునాదులు వేశారు
- లోకేష్ ఎంఎన్‌సీ కంపెనీలను తెచ్చేందుకు కృషి చేస్తున్నారు
- ఉత్తరాంధ్రను దోచుకోబట్టే వైసీపీని చిత్తుగా ఓడించారు
- గత ప్రభుత్వంలో వేల కోట్ల భూములు కబ్జా చేశారు
- రుషికొండ భవనం అధికార దుర్వినియోగానికి నిదర్శనం
- శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ



మంగళగిరి(చైతన్యరథం): విశాఖ, ఉత్తరాంధ్రను రాష్ట్రానికి ఆర్థిక రాజధానిగా మార్చాలన్న విజన్‌తోనే 2014-19 మధ్య నాడు టీడీపీ పాలనలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఎన్నో ఐటీ పరిశ్రమలను తీసుకువచ్చారని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దురదృష్టవశాత్తూ 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభు త్వం ఉన్న కంపెనీలను తరిమికొట్టి ఉత్తరాంధ్ర యువత భవిష్య త్తును అంధకారం చేసిందని ధ్వజమెత్తారు. అందుకే 2024 ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు వైసీపీని చిత్తుగా ఓడించి ఒక్క సీటు కూడా రాకుండా బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఐటీ ఉద్యోగాలకు బదులు, యువత గంజాయి, డ్రగ్స్ బారిన పడి నిర్వీర్యమయ్యేలా చేశారు.. అభివృద్ధిని వదిలేసి, భూకబ్జాలు, అరాచకాలకే ప్రాధాన్యత ఇచ్చారు. ప్రస్తుతం ఐటీ శాఖ మంత్రిగా నారా లోకేష్ విశాఖను ఐటీ హబ్‌గా మార్చేందుకు 5 లక్షల ఉద్యోగాల కల్పన అనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ జాతీయ, అంతర్జాతీయ కంపె నీలను వైజాగ్ రప్పిస్తున్నారు. ప్రభుత్వం కంపెనీలను తీసుకు వస్తుంటే ఓర్వలేక వైసీపీ నేతలు కోర్టులకు వెళ్తూ అడ్డంకులు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు.

### హైకోర్టు మొట్టికాయలు వేసినా..

ఇటీవలే టీసీఎస్ విషయంలో వైసీపీకి హైకోర్టు మొట్టికాయలు వేసినా ఇంకా సాక్షి పేపర్, సోషల్ మీడియా ద్వారా విషం కక్కు తూనే ఉన్నారు. అప్పట్లో వైవీ సుబ్బారెడ్డి, వైసీపీ నేతలు రుషికొండ నుంచి భీమిలి వరకు వేల ఎకరాల భూములను ఆక్రమించుకున్న విషయం అందరికీ తెలుసు. కేవలం సొంత లాభం కోసం కొండ లను పిండి చేసి రూ.500 కోట్లతో విలాసవంతమైన ప్యాలెస్‌లు కట్టుకున్నారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు. గతంలో వైసీపీ వేధింపుల వల్ల అమరరాజా, కియా వంటి సంస్థలు పక్క రాష్ట్రా లకు వెళ్లిపోయాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ పరిస్థితిని మార్చి పెట్టుబడిదారులకు నమ్మకాన్ని కలిగిస్తూ అభివృద్ధిని పరు గులు పెట్టిస్తోంది. ఐటీ కంపెనీలు వస్తుంటే కేసులు వేసి అడ్డుకుంటున్న వైసీపీకి యువత బాగుపడటం ఇష్టం లేదా? గంజాయి, డ్రగ్స్ ఊబిలో యువత నాశనం కావాలని కోరుకుం టున్నారా? అని ప్రశ్నించారు. భూకబ్జాలకు పేటెంట్ రైట్ కలిగిన వైసీపీ నేతలు నేడు నీతులు మాట్లాడటం హాస్యాస్పదమని మండిపడ్డారు.

### ఉత్తరాంధ్రలో మీ దోపిడీ రాష్ట్ర ప్రజలకు తెలుసు

వైవీ సుబ్బారెడ్డి విశాఖను జగన్‌రెడ్డికి రాసిచ్చిన విషయం ప్రజలందరికీ తెలుసు. రుషికొండ చుట్టూ ఉన్న వేల ఎకరాల భూములను వైసీపీ నేతల పేరు మీద దారాదత్తం చేసిన పాపం మీది కాదా? పర్యావరణాన్ని నాశనం చేసి రూ.500 కోట్లతో కట్టుకున్న ప్యాలేస్ మీ విలాసానికి నిదర్శనం కాదా? బే-పార్కు ఆక్రమణలు, దశపల్ల భూములపై సాగించిన రాజకీయం రాష్ట్ర మంతటికీ తెలుసు. మధురవాడలో రూ.1500 కోట్ల విలువైన భూమిని నాగార్జున కనస్ట్రక్షన్‌కు కారుచౌకగా అప్పగించిన దోపిడీపై లెక్కలు తేలాల్సి ఉంది. భీమిలీలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ చేసిన భూ ఆక్రమణలు, ఎన్‌సీసీ ప్రాజెక్టులో కొట్టు సత్యనారాయణ వాటాల వ్యవహారం, ఎంవీవీ సత్యనారాయణ కుటుంబం కిడ్నాప్ డ్రామాలు.. ఇవన్నీ విశాఖ ప్రజలు ఇంకా మర్చిపోలేదు. సొంత పార్టీ ఎంపీలే భూముల కోసం కొట్టుకు చచ్చిన చరిత్ర మీది కాదా? భూముల వాటాల కోసం గొడవ పడటమే కాకుండా.. ఏకంగా ఫ్యామిలీలను కిడ్నాప్ చేసుకునే స్థాయికి అరాచకాలు దిగజారిన విషయం ప్రజలెవరూ మర్చి పోలేదు. మంత్రి నారా లోకేష్ ఎంతో కష్టపడి టీసీఎస్, కాగ్ని జెంట్, డేటా సెంటర్ వంటి సంస్థలను వైజాగ్ రప్పిస్తుంటే.. వాటిని ఎలా తరిమికొట్టాలి? ఎలా కేసులు వేయాలి? అని వైసీపీ ఆలోచించడం దుర్మార్గం. యువతకు ఉద్యోగాలు రావడం మీకు ఇష్టం లేదా? ప్రజాస్వామ్యాన్ని బ్రతికిస్తామని పార్టీ పెట్టి.. మీ సొంత కేసులు మాఫీ చేసుకోవడానికే అధికారాన్ని వాడుకున్నారు. అభివృద్ధిని హర్షించడం చేతకాకపోతే సైలెంట్‌గా కూర్చోవాలి కానీ, అడ్డగోలుగా కేసులు వేయడం ఏంటి? వైసీపీ హయాంలో భూములు ధారాదత్తం అయిపోతున్నాయని..మీ పార్టీ వాళ్లే కేసులు వేసిన విషయం గుర్తులేదా? ఇప్పుడు బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారా? మీ హయాంలో బీచ్ సాండ్, మోనోసైట్, బాక్సైట్ ఏమైపోయాయి? ఏజెన్సీ ఏరియాలో బాక్సైట్ కొట్టేయడానికి అడ్డగోలుగా రోడ్లు వేసిన మ్యాపులు ప్రజల కళ్లముందే ఉన్నాయి. లాటరైట్, బాక్సైట్‌లను భారతీ సిమెంట్ ఫ్యాక్టరీలకు తరలించిన దోపిడీ అంతా ఇంతా కాదు. జగన్‌రెడ్డి పాలన అంతా దందాలు, దౌర్జన్యాలు, దోపిడీలు, అవినీతి, అక్రమాలు, అరాచకాలు అనే ఆరు సూత్రాల మీద సాగింది. ఈ దందా, దౌర్జన్యం, దోపిడీ పాలన వల్ల పెట్టుబడిదారులు ఏపీ అంటేనే భయపడి పారి పోయారు. వైసీపీ నేతల వాటాల వేధింపులు తట్టుకోలేక అమ రరాజా బ్యాటరీస్ హైదరాబాద్‌కు, ఇన్ఫోటెక్ బెంగళూరుకు, కియా అనుబంధ సంస్థలు చెన్నైకి తరలిపోయాయి. లులూ గ్రూపును తరిమికొట్టిన పాపం మీది కాదా? అని ప్రశ్నించారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు ఒక్క సెంట్ భూమిని కూడా వదలకుండా వైసీపీ నేతలు ఆక్రమించుకున్నారు. కార్తీక వన భూములను సైతం దారాదత్తం చేసిన మీరు, ఈరోజు భూముల గురించి మాట్లాడటం హాస్యాస్పదం. బాక్సైట్, లాటరైట్‌లను భారతీ సిమెంట్లకు తరలించ డానికి ఏజెన్సీలో అక్రమంగా రోడ్లు వేయించింది నిజం కాదా? బీచ్ సాండ్, మోనోసైట్ దోపిడీని ప్రజలు మర్చిపోలేదు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రినారా లోకేష్ 18 నెలల పాటు శ్రమించి, పారిశ్రామికవేత్తల్లో నమ్మ కాన్ని నింపి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మార్చారు. 5 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో కంపెనీలను తెస్తుంటే కోర్టుల ద్వారా అడ్డుకోవడం వైసీపీ నీచబుద్ధికి నిదర్శనం. టీసీఎస్ విషయంలో హైకోర్టు అక్షింతలు వేసినా, సాక్షి పేపర్లో అబద్ధపు రాతలు రాయడం వైసీపీకి అలవాటుగా మారింది. కోర్టులన్నా, వ్యవస్థలన్నా మీకు గౌరవం లేదని అర్థమైందని మండిపడ్డారు.

# దుబాయ్‌లో ఎన్టీఆర్ సజీవచరిత్ర పుస్తకావిష్కరణ

**- పాల్గొన్న మంత్రి నిమ్మల, టీడీ జనార్దన్**

**- ఘనస్వాగతం పలికిన ఎన్ఆర్‌టీ సభ్యులు**

దుబాయ్: మూడురోజుల పర్యటనలో భాగంగా మంత్రి నిమ్మల రామానాయుడు,టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్ శనివారం తెల్లవారుజామున దుబాయ్ చేరుకున్నారు. ఏపీ ఎన్నా ర్టీఎస్-ఎన్నారై డివిజన్, దుబాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. తొలి రోజు దుబాయ్‘ది ఫస్ట్ కలెక్షన్’ బిజినెస్ హెూటల్‌లో నిర్వహించిన ‘గ్రీట్ అండ్ మీట్’ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ సజీవ చరిత్ర పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. రెండో రోజు ఆదివారం దుబాయ్ తెలుగు మైనార్టీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా అబుదాబిలోనూ వారికి అపూర్వ ఆదరణ లభించింది. అక్కడ నివసిస్తున్న ప్రవాసులు ఆయనను ఆత్మీయంగా కలిసి తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, జలవనరుల సమర్థ నిర్వహణపై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రవాసులు ప్రశంసించారు. వారి సమస్యలపై మంత్రి స్పందిస్తూ అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రానికి దూరంగా ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని హృదయపూర్వకంగా కోరుకుంటున్న ప్రవాసుల భావోద్వేగాలను గుర్తించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలు అమలవుతున్నాయని వివరించారు.



# సైకో పోయాడు..
# నవ నిర్మాత వచ్చాడు

2019 ఎన్నికలకు ముందు నవరత్నాలంటూ ఊరూరా తిరిగి ప్రచారం చేసిన జగన్‌రెడ్డి.. ఎన్నికల తరువాత మేనిఫెస్టోని చెత్తబుట్టలో పడేసి ఐదేళ్ల పాలనలో 85శాతం హామీలను తుంగలో తొక్కాడు. రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశాడు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ల్యాండ్, శాండ్, మైన్, వైన్‌లో కమీషన్ల రూపంలో దోచుకున్న సొమ్ములతో నేడు మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు పుట్టినరోజు పోస్టర్ వేయడం సైకోతనానికి నిదర్శనం. వైసీపీ హయాంలో ఆర్థికంగా, సామాజికంగా ఏపీ దెబ్బతింది. వందకు పైగా బడుగు బలహీన వర్గాల సంక్షేమ పథకాలు రద్దయ్యాయి. సబ్ ప్లాన్ నిధులు రూ.80వేల కోట్లకు పైగా దారి మళ్లాయి. రాష్ట్రాన్ని నవ మోసాలతో అధోగతికి చేర్చిన సైకో పోయాడు. రాష్ట్ర పునర్నిర్మాణ సంకల్పంతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోన్న నవ నిర్మాత చంద్రబాబు గద్దెనెక్కారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్‌లోని హామీలను 90శాతం అమలు చేసి.. సూపర్ సిక్స్ కొట్టారు. సైకో రద్దు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించి.. ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యమని ప్రకటించుకున్నారు.

## నవరత్నాల పేరిట సైకో జగన్ చేసిన నవ మోసాలు

### మద్యపాన నిషేధ హామీ మోసం:

మద్యపాన నిషేధం చేస్తానని అధికారంలోకి వచ్చిన జగన్.. విషపూరిత (జే బ్రాండ్) మద్యంపోసి.. 30వేలమంది ప్రాణాలు, 35లక్షలమంది ఆరోగ్యాన్ని నాశనం చేసిన సైకో జగన్. విషపూరిత మద్యంతో రూ.3500 కోట్లకు పైగా జగన్ ముఠా దోపిడీకి పాల్పడింది. కూటమి అధికారంలోకి రావడంతోనే నూతన మద్యం పాలసీ ప్రవేశపెట్టి.. నాణమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చింది.

### 25 లక్షల ఇళ్లు మోసం:

2014-19 టీడీపీ పాలనలో మంజూరు చేసిన 3 లక్షలకు పైగా ఇళ్లను రద్దు చేసి... వాటిని తమ పార్టీ కార్యకర్తలకు, అస్మదీయులకు కట్టబెట్టిన సైకో జగన్. ఊరికి దూరంగా, నివాస యోగ్యంకాని స్థలాలను పేదలకు కట్టబెట్టి, పేదలకు సరైన స్థలపత్రాలు కూడా అందించకుండా, మౌలిక సదుపాయాలు కల్పించకుండా... బలహీలన వర్గాలను మోసం చేశాడు జగన్. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే 3లక్షల ఇళ్లు పంపిణీ చేయడంతోపాటు.. ఉగాదినాటికి 5 లక్షల ఇళ్లను పేదలకు అందించేందుకు రంగం సిద్ధం చేసింది. పేదలకు గృహాలు పంపిణీ చేసి.. వారి గుండెల్లో కొలువుదీరారు చంద్రబాబు.

### సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యం చేసిన జగన్:

సైకో ఐదేళ్ల పాలనలో ఒకటంటే ఒక్క నీటి ప్రాజెక్టు పూర్తి చేశామని చెప్పుకోలేని దుస్థితి. కమీషన్ల కోసం రివర్స్ టెండరింగ్ పేరిట ప్రాజెక్టుల భవితనే ప్రశ్నార్థకం చేశాడు జగన్. టీడీపీ ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టును 72 శాతం పనులుచేస్తే, సైకో పాలనలో కేవలం 3శాతం పనులు మాత్రమే జరిగాయి. నేడు కూటమి ప్రభుత్వంలో కేవలం 18 నెలల్లో 12 శాతం పనులు పూర్తి చేసి.. పూర్తిచేసిన పనుల శాతాన్ని 88కి చేర్చింది. 2027 నాటికి ప్రాజెక్టును పూర్తిచేసేలా శరవేగంగా పనులు సాగిస్తోన్న అపర భగీరథుడు నారా చంద్రబుబు నాయుడు. ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాంను గల్లంతు చేసి వరదల్లో 42మంది ఉసురు తీసిన సైకో జగన్. కూటమి ప్రభుత్వంలో హంద్రీ-నీవాకు రూ.3,830 కోట్లు ఖర్చు చేసి కృష్ణా జలాలను 738 కి.మీలో దూరంలోవున్న కుప్పానికి తీసుకెళ్లిన సాధకుడు చంద్రబాబు నాయుడు. రాయలసీమలో నేడు ప్రతి చెరువు జలకళతో తొణికిసలాడుతోంది. వెలిగొండ ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు 2026 జూన్‌నాటికి సాగునీరు అందించేలా పనులు జరుగుతున్నాయి. రాయలసీమ ప్రాజెక్టులకు 18నెలల్లోనే రూ.6,613 కోట్లు ఖర్చు చేసింది కూటమి సర్కారు. సైకో జగన్ ఐదేళ్ల పాలనలో ఖర్చు చేసింది కేవలం రూ.2వేల కోట్లు.

### రైతులను మోసం చేసిన జగన్:

ఏడాదికి రూ.13,500 చొప్పున రైతులకు ఇస్తానని హామీ ఇచ్చిన సైకో జగన్.. రాష్ట్ర నిధులనుంచి రైతు భరోసా కింద కేవలం రూ.7,500 మాత్రమే ఇచ్చి రైతులను నిలువునా మోసం చేశాడు. ఐదేళ్లలో ఒక్కొక్క రైతుకు రూ.30 వేలు ఎగనామం పెట్టారు. కూటమి ప్రభుత్వం ‘అన్నదాత సుఖీభవ’ పథకం కింద (పీఎం కిసాన్‌తో కలిపి) రెండు విడతల్లో మొత్తం రూ.6,309.44 కోట్లు జమ చేసి.. రైతులకు అండగా నిలిచారు చంద్రబాబు.

### ప్రతి విద్యార్థికి రూ.15వేలు మోసం:

తాను అధికారంలోకి వస్తే ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ అమ్మఒడి అమలు చేస్తానని హామీనిచ్చిన జగన్.. గద్దెనెక్కగానే ఇంట్లో ఒక్కరికేనని యూటార్న్ తీసుకున్నాడు. అమ్మఒడి కుదింపు, నాన్న బుడ్డీ వసూళ్లతో ఈ రత్నం పక్కకిపోయింది. చివరి ఏడాదిలూ పూర్తిగా ఎగనామం పెట్టాడు. కూటమి ప్రభుత్వం ‘తల్లికి వందనం’ పథకంకింద 67.27 లక్షలమంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు ఒక్కొక్కరికీ రూ.15,000 చొప్పున.. రూ.10,091 కోట్లు జమ చేసింది.

### ఉచిత వైద్యం మోసం:

పేదల ఆరోగ్య వర ప్రదాయిని ఆరోగ్య శ్రీ పథకాన్ని సైకో జగన్ నిర్వీర్యం చేశాడు. దాదాపు 11 నెలలు ఒక్క పైసా కూడా చెల్లించని పరిస్థితి. భారీగా పేరుకున్న బిల్లుల్ని ప్రభుత్వం క్లియర్ చేయకపోవడంతో వైద్య సేవలు అందించేందుకు నెట్ వర్క్ ఆస్పత్రులు నిరాకరించాయి. రూ.1,800 కోట్లు బకాయిలు పెట్టిపోయాడు. ఆ బకాయిల్ని కూడా కూటమి ప్రభుత్వం తీరుస్తుంది. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరేలా యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకొచ్చి ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షలు వరకూ ఉచిత వైద్య చికిత్స కవరేజీ అందిస్తోంది.

### ఆసరాకు టోకరా పెట్టిన జగన్:

ఈ పథకం ద్వారా మొండి బకాయిలు పెట్టేవారికి మాత్రమే ఎక్కువ ప్రయోజనం కలిగింది. ఎప్పటికప్పుడు బకాయిలు చెల్లించే బీసీ, ఎస్సీ, ఎస్టీ గ్రూపులకు ప్రయోజనం తక్కువైంది. తెలుగుదేశం ప్రభుత్వం డ్వాక్రా గ్రూపులకు రూ.3 లక్షల రుణం వరకూ సున్నా వడ్డీ రుణాలు అందించగా.. రూ.5 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక లక్షకు కుదించారు.

### అవ్వ- తాతలను మోసం చేసిన జగన్:

తాను అధికారంలోకి వస్తే పింఛన్‌ను రూ.3000 చేస్తానని చెప్పి ప్రజలను నమ్మించి.. అధికారంలోకి వచ్చిన తరువాత మాట తప్పి.. ఏడాదికి రూ.250 పెంచుకుంటూ వెళ్లాడు జగన్. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలనుంచే పింఛన్‌ను రూ.1000 పెంచి రూ.4వేలు ఇవ్వడం జరుగుతోంది.

### విద్యార్థులను మోసం చేసిన సైకో జగన్:

యూజీనుంచి పీజీ దాక పేదల చదువుకయ్యే ఖర్చు పూర్తిగా ప్రభుత్వమేభరిస్తుందని నమ్మబలికి.. అధికారంలోకి వచ్చాక పేదలకు చదువు దూరం చేశారు.టీడీపీహయాంలో 16లక్షల మందికి అందే ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రస్తుతం 10లక్షలలోపుకు కుదించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత రూ.1788కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలచేయడం జరిగింది.

జగన్ హయాంలో ప్రజలకు ఎదురైనవి “నవమోసాలు”. పేదల కళ్లలో మట్టి కొట్టి, హామీలు గాలికొదిలి.. మద్యం మాఫియా, ఇళ్ల మోసాలు, రైతులపై నిర్లక్ష్యం, విద్యార్థుల కలలను చెరిపివేతతో రాష్ట్రాన్ని వెనక్కినెట్టారు. కూటమి ప్రభుత్వంకేవలం 18నెలల్లోనే ప్రజల ఆశల్ని నెరవేర్చుతూ ముందుకు సాగుతోంది. సూపర్ సిక్స్ పథకాలు పారదర్శక పాలనకు ప్రతీకలుగా నిలుస్తున్నాయి.

**- మంగినపల్లి ఎలీషా, అనలిస్ట్**

# ఎచ్చెర్లలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

## పాల్గొన్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



ఎచ్చెర్ల, (చైతన్యరథం): ఎచ్చెర్ల నియోజకవర్గం హెడ్ క్వార్టర్‌లో విజయనగరం పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక శాసనసభ్యుడు నడికుదుటి ఈశ్వరరావు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం డిసిఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, పూర్వపు అధ్యక్షులు చౌదరి బాబ్జి, ఎచ్చెర్ల నియోజకవర్గం కూటమి ముఖ్య నాయకులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంలో భాగంగా ప్రవేశపెట్టిన "స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమంలో పాల్గొన్నారు. ఘన వ్యర్థాలు నిర్వహణ, శాస్త్రీయంగా ప్రాసెస్ చేయడం, రీసైక్లింగ్ చేయడం, కంపోస్టు తయారీ వంటి వాటి అంశాలపై యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో అవగాహన కల్పించి తద్వారా వ్యవస్థాపక పోటీ తత్వాలు పెంపొందించే విధంగా అలాగే పరిశుభ్రత ద్వారా సంపద సృష్టి ఎలా చేయాలనేది ఈ కార్యక్రమం ద్వారా ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా ఎచ్చెర్ల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులంలో శుభ్రతే ఆరోగ్యం- ఆరోగ్యమే ఆయుష్షు లక్ష్యంగా నిర్వహించిన " ముస్తాబు" కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాతపట్నంలో సందడిగా 'స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం, (చైతన్యరథం): నియోజకవర్గం కేంద్రం స్థానిక దువ్వార వీధిలోని గవర్నమెంట్ హై స్కూల్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో నిర్వహిస్తున్న "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యుడు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ, వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణ, ఆరోగ్య అలవాట్ల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తరగతి గదుల్లో ఏర్పాటు చేసిన ముస్తాబు కార్నర్ను పరిశీలించి,చేతులు కడిగే విధానం, యూనిఫాం పరిశుభ్రత, గోళ్లు, జుట్టు శుభ్రత వంటి అంశాలపై విద్యార్థులను ప్రోత్సహించారు. పిల్లలను భయపెట్టకుండా, మంచి అలవాట్లు పాటిస్తున్న విద్యార్థులను గుర్తించి అభినందించడం ద్వారా స్ఫూర్తి నింపాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,మండల నాయకులు,యూనిట్ ఇన్‌ఛార్జులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, (చైతన్యరథం): పోలాకి మండలం, మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, శుభ్రతపై ప్రతి ఒక్కరిలోనూ మార్పు రావాలని పారిశుద్ధ్యం, స్వచ్ఛత, అవినీతి నిర్మూలనలో అధికారులు, ప్రజలు భాగస్వామ్యం ఉండాలన్నారు. శుభ్రత మీద ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలనేది స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్లాస్టిక్ ని ప్రతి ఇంటి, పరిసరాల్లో వాడకుండా చూడాలన్నారు. ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్ కోసం కృషి చేయాలని కోరారు. ప్రతి ఇంటికి చెత్త సేకరణ వాహనాలు వస్తున్నాయని వాటిని వేరు చేసే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గం సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఏసిఎస్ చైర్మన్ ఖైరి భాస్కరరావు, కాయ రవి, ఎంపీడీవో, సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అభ్యుదయం సైకిల్ యాత్రకు సాదర స్వాగతం

## పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన

జలుమూరు, (చైతన్యరథం): అభ్యుదమ సైకిల్ యాత్ర శనివారం జలుమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చల్లవానిపేట వద్దకు చేరుకుంది. ఈ క్రమంలో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, పోలీస్ సిబ్బంది, స్థానిక విద్యార్థులతో అభ్యుదయ సైకిల్ యాత్ర బృందం సభ్యులను సాదరంగా ఆహ్వానించి, పుష్పగుచ్చాలు అందజేసి, సాంస్కృతిక కార్యక్రమాలతో హృదయపూర్వక స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి గారు అభ్యుదయ సైకిల్ యాత్ర బృంద సభ్యులతో కలిసి కొంత దూరం సైకిల్ తొక్కిరు. చల్లవానిపేట జంక్షన్ లో ప్రైవేట్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేకనపై జరుగుతున్న ఈ ర్యాలీపై ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. యువత అంటే శక్తి ,యువత అంటే దేశ భవిష్యత్తు ఆ యువత దేశానికి వెన్నెముక వంటి వారిని వారి శక్తి సామర్థ్యాలు డ్రగ్స్ వంటి వ్యసనాలకు బలికాకుండా కాపాడుకోవాలి అని అన్నారు.ఒకసారి సరదాగా మొదలయ్యే డ్రగ్స్ అలవాట్లు జీవితాలను, కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తుందని తెలిపారు. వీటిని అరికట్టడానికి విద్యాసంస్థలు, తల్లిదండ్రులు మరియు సమాజం సమన్వయంతో పని చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ,కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదకద్రవ్య వ్యతిరేక ఉద్యమ సైకిల్ యాత్ర


పాతపట్నం, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో సైకిల్ యాత్ర నిర్వహించింది. "జీవితం చాలా విలువైనది, డ్రగ్స్ బారిన పడకండి అనే నినాదంతో సాగిన ఈ యాత్రలో దారి పొడుగునా విద్యార్థులు, యువత పాల్గొని డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు వ్యక్తిని కాదు, కుటుంబాన్ని కాదు, సమాజాన్నే నాశనం చేస్తాయని,ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సైకిల్ ర్యాలీ పాతపట్నం మండలం కొరసవాడ గ్రామం వద్దకు చేరుకున్న సందర్భంగా, గౌరవ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ర్యాలీని ఘనంగా స్వాగతించి డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.



# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి

పార్వతీపురం, (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, కొమరాడ మండలం పుడేసు, పరశురాంపురం గ్రామాలకు చెందిన కలప నమిత, అధికారి సుప్ప అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే దృష్టికి రాగా, వారికి ముఖ్యమంత్రి



సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌరవ శ్రీమతి తోయక జగదీశ్వరి గారు కలప నమితకు రూ.21,960/- మరియు అధికారి సుప్పకు రూ.40,000/- విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు అనారోగ్యం వంటి ఆపద్భాందవ పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం అండగా నిలవడం తమ బాధ్యత అని అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, అవసరమైన వారికి సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శనపతి శేఖర్ పాత్రుడు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు, ఏఎంసీ వైస్ చైర్‌పర్సన్ గార గౌరీశంకర్, జనసేన మండల కన్వీనర్ తెంటు శ్రీకర్, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

# వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణకు పకడ్బందీ ఏర్పాట్లు

## వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్ల పరిశీలన



కాకినాడ, (చైతన్యరథం): మోడీ, వాజ్‌పేయి సుపరిపాలన యాత్రలో భాగంగా ఆదివారం కాకినాడ నగరంలో నిర్వహించనున్న మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పరిశీలించారు. శనివారం ఉదయం నగరంలోని మూడు లైట్లు జంక్షన్ వద్ద ఏర్పాటు చేయనున్న వాజ్‌పేయి విగ్రహ ప్రాంతాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు బీజేపీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ యెనిమిరెడ్డి మలకొండయ్య, సీనియర్ నాయకులు పైడా కృష్ణమోహన్‌లు ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం జరగనున్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, భద్రత, వేదిక నిర్వహణ తదితర అంశాలపై ఎమ్మెల్యే వనమాడి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పరిశీలనలో కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణతో పాటు బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.



కొవ్వూరు లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వద్ద నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి, టుమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, సూరపని చిన్ని, ప్రిన్సిపల్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ చెప్పారు.. మేము ఆచరించాం!

## 8 మంది విదేశీ విద్యార్థులకు లాప్ టాప్లు అందచేతపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం, (చైతన్యరథం): రాష్ట్ర ఐటీ విద్యా శాఖామాత్యులు నారా లోకేష్ సూచనను తూచా తప్పకుండా ఆచరించానని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఈ మేరకు ఆయన తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరఫున 8 మంది విదేశీ విద్యార్థులకు లాప్ టాప్ లను పార్టీ నాయకులతో కలిసి అందచేశారు. శుక్రవారం రాజమహేంద్రవరం పర్యటనకు వచ్చిన మంత్రి నారా లోకేష్ ఆర్ట్స్ కళాశాలలో దక్షిణాఫ్రికా దేశాలకు చెందిన 8 మంది విద్యార్థులతో సమాలోచనలు జరపగా తమకు లాప్ టాప్లు లేవని లోకేష్ వద్ద ప్రస్తావించారని, అయితే లోకేష్ వెంటే ఉన్న తాను ఆ విద్యార్థులకు కావాల్సిన లాప్ టాప్లు అందచేస్తామని ఇచ్చిన హామీ మేరకు శనివారం వాటిని సదరు విదేశీ విద్యార్థులకు తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరఫున అందచేసినట్టు తెలిపారు. వీరంతా బాగా ఇబ్బందులు ఉన్న దేశాల నుంచి వచ్చారని, ఆర్థికంగా వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇంత చక్కటి సేవా కార్యక్రమాన్ని తనకు అప్పగించిన లోకేష్కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా తమ కోరిక మేరకు వారికి కావాల్సిన లాప్ టాప్లు అందడంతో మంత్రి లోకేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ లకు విదేశీ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మజ్జి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, రెడ్డి మణేశ్వరరావు, ఉప్పులూరి జానకీ రామయ్య, దాస్యం ప్రసాద్, సలాది ఆనంద్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రరావు, ముళ్ల మాధవ్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'కళాభారతి'గా మాకవరపాలెం జీజేసీ వేదిక

## స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడి

మాకవరపాలెం, (చైతన్యరథం): మండల కేంద్రంలోని మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి పనులపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు ప్రత్యేక చొరవ చూపారు. కళాశాలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన శనివారం స్వయంగా పరిశీలించారు.కళాశాల ఆవరణలో నిర్మిస్తున్న స్టేజి (వేదిక) పనులను పరిశీలించిన స్పీకర్, దానికి "కళాభారతి" అని పేరు పెట్టాలని సూచించారు. విద్యార్థుల్లో సాంస్కృతిక భావాలు పెంపొందేలా ఈ వేదిక ఉపయోగపడాలని ఆకాంక్షించారు. అలాగే, కళాశాల ఆవరణలో నిరుపయోగంగా పడి ఉన్న ఆర్.ఓ ప్లాంట్‌ను స్పీకర్ గమనించారు. వెంటనే మరమ్మతులు చేయించి, విద్యార్థులకు తాగునీరు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రహరీ గోడ మెయిన్ గేట్ నిర్మాణ పనులను పరిశీలించారు. పెద్ద గేటు పక్కన విద్యార్థుల రాకపోకల సౌకర్యార్థం ఒక చిన్న గేటు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. కళాశాల మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు.




# జిల్లా సమగ్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఆముదాల వలస ఎమ్మెల్యే కూన రవికుమార్ వెల్లడి



శ్రీకాకుళం, (చైతన్యరథం): జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశం జిల్లావ్యాప్తంగా అభివృద్ధి దిశగా కీలకంగా సాగింది. ఈ సమావేశానికి ఆముదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ హాజరై ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల మెరుగుదలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను గంభీరంగా పరిగణించి, తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రత్యేకంగా గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతాయని కూన రవికుమార్ పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం, అవినీతి చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేసినప్పుడే జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.సర్వ సభ్య సమావేశంలో సభ్యులు తమ తమ ప్రాంతాలకు సంబంధించిన సమస్యలను లేవనెత్తగా, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల పరిషత్ సభ్యులు, జడ్పీ సభ్యులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు.



# నేటి నుంచి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

## నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో భారీ ఏర్పాట్లు, పరిశీలించిన టీడీపీ నాయకులు



మంగళగిరి, (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో ఆదివారం నుంచి జనవరి 21వ తేదీ వరకు జరగనున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాట్లను టీడీపీ నాయకులు శనివారం పరిశీలించారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహణ, ప్లే గ్రౌండ్ లెవలింగ్, క్రికెట్ పిచ్, తాగునీటి సదుపాయం వంటి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, టీడీపీ సీనియర్ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావులు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ సూచనలతో టోర్నమెంట్‌కు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. టోర్నమెంట్‌లో 128 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రీమియర్ లీగ్ సిజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ 3 లక్షలు, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు, తృతీయ బహుమతి కింద రూ. లక్ష నగదును బహుమతులు ప్రదానం చేస్తారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి మంత్రి నారా లోకేష్ సొంత ఖర్చులతో వివిధ రకాల టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నారని చెప్పారు. నియోకవర్గంలో విద్యతో పాటు క్రీడలను పోత్సహించండం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఏపీని క్రీడారంగంగా తీర్చిదిద్దటమే మంత్రి నారా లోకేష్ ధ్యేయమని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు జాతీయ, రాష్ట్ర స్థాయిలో రాణించిన క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఇంటి స్థలంతో పాటు నగదు ప్రోత్సాహకాలను అందిస్తున్నారని చెప్పారు. క్రీడాకారుల్లో నూతనోత్సాహాన్ని నింపేలా కూటమి ప్రభుత్వం రాబోయే ఐదేళ్లకు కొత్త క్రీడా విధానం రూపొందించిందన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# చీపురుపట్టిన మంత్రి కొలుసు

## మొర్సపూడిలో సందడిగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



నూజివీడు, (చైతన్యరథం): నూజివీడు మండలం, మొర్సపూడి గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. స్వయంగా చీపురు పట్టి స్థానిక నాయకులు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రామస్తులతో కలిసి గ్రామ రోడ్లను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా గ్రామాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుతూ, అందంగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ, పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరి వ్యక్తిగత బాధ్యతగా మారాలని అన్నారు. పరిశుభ్రమైన గ్రామాల ద్వారానే ఆరోగ్యకరమైన సమాజం నిర్మించవచ్చని పేర్కొన్నారు. అనంతరం మంత్రి మొర్సపూడి గ్రామంలోని ఎంపీపీ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ముస్తాబు కార్యక్రమంలో పాల్గొని, చిన్నారులతో కలిసి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థిని ముస్తాబు చేస్తూ, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై పిల్లలకు సూచనలు చేశారు. చిన్ననాటి నుంచే పరిశుభ్రత అలవాటభవిష్యత్తులో ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు కోవెలమూడి

## ప్రథమ వర్ధంతి సందర్భంగా అన్నదానం, పేద విద్యార్థులకు దుప్పట్లు

గుంటూరు(చైతన్యరథం): నగరంలోని సత్యసాయి ట్రస్ట్ సంగడిగుంట కన్వెషన్ హాల్‌లో శనివారం కోవెలమూడి నారాయ ణరావు ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నారాయణరా వు తనయుడు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, టీడీపీ జోన్-5 ఇన్‌చార్జ్ కోవెలమూడి రవీంద్ర (నాని) పాల్గొన్నారు. బ్రాడీపేట అంధుల పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు, టీ షర్టులు పంపిణీ చేశారు. అనంతరం పేద విద్యార్థులకు అన్నదానం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నారాయణరావు గుంటూరు జిల్లా కు చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రశంసించారు. పార్టీలో క్రమశిక్షణ కలిగిన నేతగా ఎదిగి ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. నారాయణరావు తనయుడు, కార్పొరేషన్ మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ తన తండ్రి ప్రథమ వర్ధంతిని అంధుల పాఠశాల విద్యార్థులతో చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తండ్రి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. అనంతరం దివ్యాం గ విద్యార్థులకు దుప్పట్లు, టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో కుటుంబసభ్యులు, బంధువులు, నారాయణరావు అభిమానులు పాల్గొన్నారు.





# కొండవీడుకు పూర్వవైభవం : ప్రత్తిపాటి పుల్లారావు

చిలకూరిపేట, (చైతన్యరథం): స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా ప్రజలకు స్వచ్ఛత-శుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు, చెత్త రహిత మున్సిపాలిటీలు, గ్రామాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు, ప్రతి నెలా మూడోశనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహి స్తోందని మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం ఆయన పట్టణంలోని పలువార్డుల్లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని, వీధులు, కాలువల శుభ్రతను పరిశీలించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయం లో నిర్వహించిన స్వచ్ఛతా దినోత్సవంలో పాల్గొని, స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి, మీడియాతో మాట్లాడారు. గత పాలకులు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది టన్నుల చెత్తను పోగేసి వెళ్లిపోతే, ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక పట్టుదలతో కేవలం ఏడాదిలోనే చెత్తకుప్పల్ని తొలగించి, డంపింగ్ యార్డులను సుందరీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని ప్రత్తిపాటి చెప్పారు. తాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థ, వీధిలైట్ల ఏర్పాటుతో పాటు, పారిశుధ్య నిర్వహణపై కూటమిప్రభుత్వం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షిస్తోందన్నారు. ప్రజలు కూడా తమ బాధ్యతగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. పట్టణంలో గతంలో పైపులైన్ల ఏర్పాటులో భాగంగా రోడ్లను అడ్డగోలుగా తవ్వేశారని, సదరు కాంట్రాక్ట్ సంస్థకు మున్ముందు ఎలాంటి పనులు కేటాయించవద్దని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. ఇష్టానుసారం రోడ్లు తవ్వేసి ఏడేళ్లపాటు ప్రజలకు నరకం చూపించారని, చేసిన తప్పులు సరిచేయకుండా, వారికి మరలా పనులిస్తే ప్రజలు ఊరుకోరన్నారు. రోడ్ల నిర్మాణానికి పంచాయతీ రాజ్ శాఖ నుంచి రూ.10 కోట్లుఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో రోడ్ల నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరైనట్టు ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలు ఎక్కువగా వినియోగించే ప్రధాన రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రపోజల్స్ సిద్ధం చేసినట్టు తెలిపారు. కొండవీడు కోట అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్న ప్రత్తిపాటి, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కేంద్రప్రభుత్వ పథకాల పరిధిలోని నిధులతో చారిత్రాత్మక ప్రదేశానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. 2026లో కొండవీడు కోటను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రఖ్యాత పర్యాటక, ఆధ్మాత్మిక కేంద్రంగా మారుస్తామని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. స్వయం సహాయక సంఘాల మాటున అవినీతి గత పాలకుల ధనదాహానికి నిదర్శనంపల్నాడు జిల్లాలో తాజాగా బహిర్గతమైన స్వయం సహాయ సంఘాల నిధుల కుంభకోణం గత పాలకుల అవినీతి, ధన దాహానికి నిదర్శనమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. ప్రపంచస్థాయిలో పేరుప్రఖ్యాతులు పొందిన తెలుగు మహిళల స్వయంసహాయ సంఘాల్ని కూడా కలుషితం చేసి, తమ అవినీతికి అవాసంగా మార్చుకోవడం వైసీపీనేతలకే చెల్లిందన్నారు. డ్వాక్రా, మెప్మా సంఘాల్లో అవినీతి వ్యవహారం నరసరావుపేట కేంద్రంగా వెలుగుచూసిందని, దానిలో రోజుకో కొత్త అంశం వెలుగులోకి వస్తోందని, ప్రభుత్వం దీనిపై కచ్చితంగా దృష్టి పెట్టి, బాధ్యుల్ని కఠినంగా శిక్షిస్తుందని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ఆ కుంభకోణం వాసనలు చిలకలూరిపేట కు పాకకుండా చూడాలని అధికారుల్ని ఆదేశించారు. శంకర కంటి ఆసుపత్రి, ఆస్టర్ రమేశ్ ఆసుపత్రుల సంయుక్త సహకారంతో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 40వ ఉచిత మెగా కంటి గుండె వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ఎన్టీఆర్ వైద్యసేవ, సీఎం.ఆర్.ఎఫ్ పరిధిలోకి వచ్చే వైద్యసేవలకు కూడా నిపుణులైన వైద్యుల మెరుగైన వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డీఈ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత నిత్య జీవితంలో భాగం కావాలి

జొన్నవాడలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ - స్వచ్ఛ దివస్‌లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు, (చైతన్యరథం): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పరిశుభ్రతే దైవత్వమనే పెద్దల మాటను ఆచరణలో నిజం చేసి చూపాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ సందర్భంగా ఆమె బుచ్చిరెడ్డి పాళెం మండలం జొన్నవాడ గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. జొన్నవాడ కామాక్షమ్మ ఆలయ పరిసరాలలో ఆమె స్వయంగా చీపురు పట్టి వీధులు శుభ్రం చేసి స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌లా మారారు. అనంతరం ప్రజలచే పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతను తెలియచేసే స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ పరిశుభ్రత నిత్య జీవితంలో భాగం కావాలన్నారు. స్వచ్ఛత అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పెద్దలు పిల్లలకు పరిసరాల శుభ్రత పై అవగాహన కల్పించాలని కోరారు. పరిసరాల ప్రశుభ్రతే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ – స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు కలిసి నిర్వహించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జొన్నవాడ కామాక్షమ్మ ఆలయానికి వచ్చే భక్తులు ఎక్కడంటే అక్కడ వ్యర్థాలు వేయకుండా ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. ఒక భక్తుడు ఆలయ ప్రాంగణంలో పడి వున్న కాగితాన్ని మనం తీసి డస్ట్‌బిన్‌లో వేసినా అది మనం అమ్మవారికి చేసే నిజమైన సేవ అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నవాడ ఆలయ ఛైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, సర్పంచ్ పెంచలయ్య, ఆలయ ఇఓ శ్రీనివాసులు రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టీడీపీ సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, రాష్ట్ర చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, జొన్నవాడ ఆలయ పాలకమండలి సభ్యులు స్థానిక టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# కొండపిలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర




పాల్గొన్న మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

కొండపి, (చైతన్యరథం): ప్రకాశం జిల్లాలో కొండపి నియోజకవర్గంలో పొన్నలూరు మండల కేంద్రంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, అధికారులు పాల్గొన్నారు.



వెలిగండ్ల మండలం జడ్పీహెచ్ పాఠశాలలో ముస్తాబు (శుభ్రతే ఆరోగ్యం - ఆరోగ్యమే ఆయుస్సు ) కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, మండల టీడీపీ నాయకులు

# అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జీ ఫోన్ల పంపిణీ

అధికారులతో కలిసి పాల్గొన్న దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, (చైతన్యరథం): పట్టణంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం దర్శి నియోజకవర్గం లోని 334 మంది అంగన్వాడీ కార్యకర్తలకు, 15 మంది సూపర్వైజర్లకు మొత్తం 344 మందికి అధికారులతో కలిసి అంగన్వాడి కార్యకర్తలకు శనివారం 5జీ ఫోన్‌లను డాక్టర్ లక్ష్మీ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ మహిళల భద్రత, మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వం అంగన్వాడీలను బలోపేతం చేసి శిశువుల పరిపుష్టి, మంచి ఆహారం, మంచి ఆరోగ్యం అందించాలన్న లక్ష్యంతో సాంకేతికతను జోడించే విధంగా ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, నిరంతరం ప్రజల అభివృద్ధి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని ఆమె వివరించారు. దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు చేయి చేయి కలపాలని అభివృద్ధి ప్రాంతంగా మార్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల ఎంపీడీఓ కల్పన, అంగన్వాడీ సీడీపీఓ ఆర్. పరిమళ, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ కమిటీ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న కూటమి శ్రేణులు, తదితరులు ఉన్నారు.




యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 29 మందికి 18,65,699 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు.

# మంత్రి లోకేష్ పర్యటన సూపర్ సక్సెస్

రాజమహేంద్రవరం, (చైతన్యరథం): రాష్ట్ర చరిత్రలో కనివిని ఎరగని విధంగా రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ రాజమహేంద్రవరం పర్యటన విజయవంతమైందని నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు( వాసు ) అన్నారు. గత రెండు రోజులుగా లోకేష్ పర్యటన నిమిత్తం తెలుగుదేశం పార్టీ కేడర్ అహర్నిశలు కష్టపడి పని చేశారని, క్రమశిక్షణ పాటించి తెలుగుదేశం పార్టీకి ఉన్న పేరును నిలబెట్టారన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ వయసులో చిన్నవారు అయినప్పటికీ ఎంతో సహనంతో, ఓపికతో విద్యార్థులతోనూ, అధ్యాపకులతోనూ, పార్టీ క్యాడర్ తోను, రాష్ట్ర నాయకులతోను, కార్యకర్తలతోనూ, అందరితోనూ వారి పరిస్థితులను తెలుసుకుంటూ సెల్ఫీలు దిగడం ఆయన మంచితనానికి, విశాల దృక్పథానికి మచ్చుతునకని అన్నారు. లోకేష్ పర్యటన విజయవంతం చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన పోలీసులకు ,మీడియాకు, తెలుగుదేశం పార్టీ కేడర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. లోకేష్ పర్యటనకు సుమారు 30 వేలమంది జనం వచ్చారని, ముఖ్యంగా మహిళలు స్వచ్ఛందంగా వచ్చారన్నారు. ప్రత్యర్థి పార్టీ తాయిలాలతో తరలించిన మహిళలు కాదన్నారు. లోకేష్ పర్యటనలో పార్టీలైన తెలుగుదేశం, జనసేన, నాయకుల, కార్యకర్తల సహకారం మర్చిపోలేమన్నారు. రాష్ట్రంలో మొట్టమొదట సారిగా దేవాదాయ కమిటీలన్నీ కూటమి పార్టీల నాయకుల సహాయ సహకారాలతో వివాదాలకతీతంగా కమిటీలు వేసుకోవడం రాష్ట్ర చరిత్రలో రికార్డ్ అని లోకేష్ అభినందించారన్నారు. రాష్ట్రంలో కప్ రాష్ట్రంలో కుప్పం, హిందూపురం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా అయినట్లుగానే, మంగళగిరి, రాజమహేంద్రవరం సీట్లు కూడా భవిష్యత్తులో కంచుకోటగా అయ్యే విధంగా రాబోయే రోజుల్లో తమ గట్టి గా కృషి చేస్తామన్నారు.

లోకేష్ పర్యటనలో అక్కడక్కడ చిన్న,చిన్న లోపాలు జరిగాయని, వాటిని భవిష్యత్తులో పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు మజ్జి రాంబాబు, వర్రే శ్రీనివాసరావు, రెడ్డి మణి , బుడ్డిగ రవి, కడలి రామకృష్ణ, ఉప్పులూరి జానకిరామయ్య, ద్వారా పార్వతి సుందరి, కొయ్యల రమణ, మొఖమాటి సత్యనారాయణ, కంటిపూడి శ్రీనివాసరావు, కరగాని వేణు, అస్లాం, సలాది ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక

ఉదయగిరి ఎమ్మెల్యే కాకర సురేష్

నెల్లూరు, (చైతన్యరథం): మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం రూపురేఖలు మార్చేందుకు వెల్లలు దాటి వచ్చానని, అభివృద్ధి చేసి చూపించి ఎంతోమంది జీవితాలను మారుస్తానని, అభివృద్ధికి అడ్డు వచ్చిన వారిని.. తొక్కుకుంటూ ముందుకు వెళ్తానని, ఇప్పటికే 300 కోట్ల రూపాయలతో ఉదయగిరిని అభివృద్ధి చేశానని ఉదయగిరి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం నెల్లూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం అధికారం చేపట్టిన 18 నెలల కాలంలో సుమారు 300 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణానికి 150 కోట్లు వెచ్చించి రహదారి పనులు మరియు అనుసంధానం బ్రిడ్జిలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలో అవసరమైన చోట్ల రోడ్లు, రహదారి అనుసంధానం రోడ్లు, బ్రిడ్జిలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మారుమూల గ్రామాలకు సైతం రహదారిని ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2024– 25 సంవత్సరానికి 510 పనులకు 29 కోట్ల 69 లక్షల రూపాయలతో 2025– 26 సంవత్సరానికి 186 పనులకు 15 కోట్ల 94 లక్షల రూపాయలతో మొత్తం 45 కోట్ల తో ఎనిమిది మండలాలలోని 143 పంచాయతీలలో అంతర్గత సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఆరోగ్య రంగం వైపు ప్రత్యేక దృష్టి సాధించి ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి 5. 50 కోట్లు నిధులు రాబట్టామన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా

## అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



బనగానపల్లి, (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. బనగానపల్లె పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.

# టీడీపీ కార్యకర్తకు ఎమ్మెల్యే పరిటాల పరామర్శ



రాప్తాడు, (చైతన్యరథం): నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, రామగిరి మండల మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు, హిందూపురం పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షుడైన బడముద్దల రంగయ్య గత రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతుండగా వెళ్లి పరామర్శించారు. అనంతరం రామగిరి మండలం కంచికుంట గ్రామానికి చెందిన గొల్ల వరుణ్ కుమార్ వారం రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా వెళ్లి పరామర్శించి, వైద్య సహాయం నిమిత్తం గౌరవ ముఖ్యమంత్రి గారు మంజూరు చేసిన 4.50 లక్షల ఎల్ఓసిని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. అనారోగ్యానికి గురై అదే హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న తోపుదుర్తి గ్రామానికి చెందిన ఆదినారాయణను పరామర్శించారు.

# కడప టీడీపీలో జోష్

## భారీగా చేరికలు.. పార్టీలోకి 100 కుటుంబాల రాక



కడప, (చైతన్యరథం): నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రోజురోజుకూ మరింత బలపడుతోంది. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారు. ఈరోజు కడప నియోజకవర్గంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి గారు మరియు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి ఆధ్వర్యంలో భారీ చేరికలు జరిగాయి. స్థానిక నాయకులు గోవింద్ ఆంజనేయులు మరియు గోవింద్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పూసల కమ్యూనిటీకి చెందిన సుమారు 100 కుటుంబాలు ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారందరికీ శ్రీనివాసరెడ్డి గారు, మాధవి గారు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ పటిష్టతకు కృషి చేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు టీడీపి నగర అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, టీడీపి మహిళా అధ్యక్షురాలు పార్వతి, పాలకొండ్రాయి స్వామి టెంపుల్ చైర్మన్ రెడ్డయ్య యాదవ్, సివిల్ సప్లై డైరెక్టర్ సుబ్బరాయుడు యాదవ్, లేబర్ అసోసియేషన్ డైరెక్టర్ లోమడా మోహన్ రెడ్డి, 19 డివిజన్ ఇంచార్జ్ రాణి,పసుపులేటి మనోజ్ కుమార్, పసుపులేటి విజయ్ కుమారి, కొండేటి వెంకటరమణ, తన్నీరు వెంకటయ్య, తన్నీరు సుబ్బరామయ్య, నిడిగిడి రమణ, తుపాకులు మునగారెడ్డి, గోవింద్ సరస్వతి, కటాల లక్ష్మి దేవి, తన్నీరు నారాయణమ్మ, రెడ్డమ్మ, నాగేంద్ర, మనీ నిడిగిడి తదితర నాయకులు పాల్గొన్నారు.



అనంతపురం క్యాంప్ కార్యాలయానికి వివిధ సమస్యలు, కారణాలపై విచ్చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో సమావేశమమైన రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

## ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

లక్కవరపుకోట, (చైతన్యరథం): శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారాన్ని లక్ష్యంగా 'శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి లక్కవరపుకోట క్యాంపు కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు..."ప్రగతి పథంలో ఎస్.కోట ప్రజల సమస్యల పరిష్కార వేదిక" పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా అభ్యర్ధనలు స్వీకరించి, పారదర్శకంగా పరిష్కారాలు కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు ఇచ్చిన బ్రహ్మాండమైన మెజారిటీ మాండేట్‌ను గౌరవంగా స్వీకరించి, ఆ విశ్వాసానికి తగ్గట్లుగా బాధ్యతాయుత పరిపాలన అందించడం తన ధ్యేయమని ఆమె పేర్కొన్నారు. ప్రజా దర్బార్‌లో మొత్తం 60 సమస్యలు నమోదు కాగా, వాటిలో కొన్ని సమస్యలకు అక్కడికక్కడే తక్షణ పరిష్కారాలు అందించారు. మిగతా ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు ప్రారంభించినట్టు పేర్కొన్నారు. శృంగవరపుకోట నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. భూ సమస్యలు, పెన్షన్స్, ఇళ్ల స్థలాలు, విద్యుత్తు,డ్రైనేజీ,రోడ్స్ ఇతరితర సమస్యలపై ఎమ్మెల్యే కి వినతిపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ రత్నాజీ, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ జీ.ఎస్ నాయుడు,కోళ్ల శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు, దోకుల అచ్చెం నాయుడు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, ఉపాధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జ్ కొట్యాడ ఈశ్వరరావు, ఇందుకూరి శ్రీనురాజు, తెలుగు యువత శ్రీనాథ్ రాజేష్, సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీలోకి మడకశిర మండల వైసీపీ నాయకులు

## కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి

మడకశిం, (చైతన్యరథం): మడకశిర పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గారి ఆధ్వర్యంలో మడకశిర మండలం వైసీపీ నాయకులు నారాయణప్ప, నాగలింగప్ప ,నాగేంద్రప్ప వీరలింగప్ప, శంకరప్ప, సన్నాడివప్ప మూర్తి ,చరణ్ ,కాంతయ్య ,లక్ష్మీకాంత నరసింహప్ప, హరీష్, నారాయణప్ప హనుమంతరాయ హరీష్ వీరితోపాటు 30కుటుంబాలు పసుపు కండువా కప్పుకొని తెలుగుదేశం పార్టీలో చేరారు . టిడిపిలో చేరిన వారు మాట్లాడుతూ గ్రామాల సమగ్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంలోని సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు యువ నాయకులు నారా లోకేష్ బాబు గారి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి టిడిపిలోకి రావడం జరిగిందన్నారు, ఇన్ని రోజులు వైసీపీ పార్టీలో ఉండి ఎంత కష్టపడినా గుర్తింపు రాలేదని కేవలం జగన్మోహన్ రెడ్డి అతని స్వార్థం కోసం మమ్ములను వాడుకున్నారని ఇంత జరిగిన నాయకులుగా మాకు గుర్తింపు ఇవ్వలేదన్నారు, వైసిపి పార్టీ వారు కోటి సంతకాల సేకరణ ఒక నాటకమని ప్రజల్లో విద్యార్థుల్లో స్పందన కరువైందని సాక్షి పత్రికలో ప్రచారం మాత్రం చేసుకుంటున్నారే తప్ప వైసిపి పార్టీ అవలంబిస్తున్న విధానాలను కార్యకర్తలకు నచ్చటం లేదని పార్టీలో ఉంటే మనుగడ ఉండదని గ్రహించి గ్రామాలలో ఉన్న సమస్యలను అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవాలంటే కూటమి ప్రభుత్వంలో చేసుకోవచ్చని గ్రహించి టిడిపిలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ డైరెక్టర్ భక్తర్ సాబ్, రఘురాం, రమేష్, కరియన్న, నాయకులు పాల్గొన్నారు.





## కొడనాడు ఎస్టేట్ కేసులో ముగ్గురికి అరెస్ట్ వారెంట్

చెన్నై: నీలగిరి జిల్లా కొడనాడు ఎస్టేట్‌లో జరిగిన హత్య, దోపిడీ కేసులో వరుసగా విచారణకు హాజరుకాని ముగ్గురికి న్యాయస్థానం అరెస్టు వారెంటు జారీచేసింది. దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత, ఆమె స్నేహితురాలు వీకే శశికళకు సొంతమైన కొడనాడు ఎస్టేట్‌లో 2017 ఏప్రిల్ 23న సెక్యూరిటీ గార్డును హతమార్చిన ఓ ముఠా బంగ్లాలో చొరబడి కొన్ని కీలక దస్తావేజులను అపహరించింది. ఈ వ్యవహారంలో ప్రధాన నింది తుడైన సయన్ సహా పది మందిని పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో, ఇక్కడ జరిగిన హత్యా, దోపిడీ కేసుకు సంబంధించి శుక్రవారం ఉదయం జరిగిన విచారణకు ప్రభుత్వ తరుపు న్యాయవాది కనకరాజ్, సీబీసీఐడీ ఏడీఎస్పీ మురుగవేల్, నిందితుల తరుపున న్యాయవాది జితిన్‌జాయ్ హాజరయ్యారు. న్యాయవాదుల వాదనలు విన్న అనంతరం ఈ కేసులో వరుసగా విచారణకు హాజరుకాని సదీశన్, దిబు, సంతోష్ స్వామిలకు న్యాయమూర్తి మురళీధరన్ అరెస్టు వారెంటు జారీచేసి తదుపరి విచారణ జనవరికి వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

## షటిల్ ఆడుతున్న బాలుడిపై మాజీ జిమ్ ట్రైనర్ దాష్టీకం..

బెంగుళూరులో అమానవీయ ఘటన చోటు చేసుకుంది. రోడ్డుపై షటిల్ ఆడుకుంటున్న ఓ బాలుడిపై రంజన్ అనే మాజీ జిమ్ ట్రైనర్ దారు ణంగా దాడి చేశాడు. దీనికి సంబంధించిన దృశ్యం సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డయ్యాయి. వీడియోలో చూపించి నట్లు కొంతమంది పిల్లలు రోడ్డుపై షటిల్ ఆడుకుంటున్నారు. వారితో పాటు ఓ బాలుడు కూడా షటిల్ ఆడు తున్నాడు. ఇంట్లో



నుంచి బయటికి వచ్చిన రంజన్‌కి ఏమైందో కానీ..పరుగున వచ్చి బాలుడిని వెనుక వైపు నుంచి బలంగా తన్నాడు. దీంతో ఆ బాలుడు ఒక్కసారిగా కిందపడిపోయాడు. కనుబొమ్మలకు దెబ్బతగిలి రక్తం వచ్చింది, శరీరం, చేతులపై తీవ్ర గాయాల య్యాయి. అతని ప్రవర్తన చూసి అక్కడ వాళ్లంతా ఒక్కసారిగా షాక్ కి గురయ్యారు. ఈ ఘటనపై బాలుడి తల్లి బనశంకరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సీసీటీవి ఫుటేజ్ ఆధారంగా పోలీసులు రంజన్‌ని అరెస్ట్ చేసి.. తర్వాత బెయిల్‌పై విడిచి పెట్టారు. నిందితుడు రంజన్ గతంలోనూ పలు ప్రాంతాల్లో చిన్న పిల్లలపై అటాక్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉద్దేశపూర్వకం గానే పిల్లలను లక్ష్యంగా చేసుకొని వారిపై దాడులు చేస్తారని అతని ప్రవర్తన ఒక సైకోలా ఉంటుందని స్థానికులు తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్ దృశ్యాల ఆధారంగా రంజన్‌పై సెక్షన్ బీఎన్‌ఏ 115/2 కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే.. ఈ ఘటనపై బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ తీవ్రంగా స్పందిం చింది. ఈ ఘటన గురించి కమీషన్ అధ్యక్షులు శశిధర్ కొసాం బే స్పందిస్తూ.. ఇదో దారుణమైన సంఘటన, పిల్లలు స్వేచ్ఛగా జీవించే హక్కు ఉంది. అలాంటి వారిపై దాడులు చేయడం వారిని మానసికంగా కృంగదీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కమీషన్‌లో ఫిర్యాదు చేసి నింది తుడిపై కఠినచర్యలు తీసుకునేలా చేస్తామని అన్నారు.

## హీరో శివకార్తికేయన్ కారుకు ప్రమాదం

చెన్నై: ప్రముఖ నటుడు శివకార్తికేయన్ కారు రోడ్డు ప్రమాదా నికి గురైంది. ఆయన ప్రయాణిస్తున్న కారును మరో కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన కారు కాస్త దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. పక్కనే ఉన్న ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కారులో శివకార్తికేయను, ఆయన కుటుంబసభ్యులు ఉన్నట్లు సమాచారం. కాగా వీరెవరికీ గాయా లు అవలేదని, అంతా క్షేమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# చొరబాటుదారుల ఏరివేతకే ఎస్ఐఆర్

**- మీ తప్పిదాలను సరిదిద్దుతున్నాం**

**- కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ ఫైర్**

గువాహటి: ఎన్నికల ప్రక్రియలో చొరబాటుదారు లను దూరంగా ఉంచేందుకే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను ఎన్నికల కమిషన్ చేపట్టిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. అయితే చొరబాటు దారులను కాపాడేందుకు కొందరు ద్రోహులు ప్రయత్నిస్తున్నారని తప్పుపట్టారు. చొరబాట్లను నిలిపి వేసేందుకు కేంద్రం కఠిన చర్యలు తీసుకుంటోందని చెప్పారు. అసోంలోని గువాహటిలో శనివారం జరిగి న కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ అసోం, ఈశాన్య రాష్ట్రాలకు దశాబ్దాలుగా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ చేసిన తప్పిదాలను తాను సరిదిద్దుతున్నానని చెప్పారు.

**కాంగ్రెస్ పాపాల చిట్టా**


కాంగ్రెస్ ప్రభుత్వాలు అసోం, ఈశాన్య రాష్ట్రాల ను అభివృద్ధికి నోచకుండా పాపం మూటకట్టుకు



న్నాయి. తద్వారా ఐక్యత, భద్రత, సమగ్రత పరంగా దేశం భారీ మూల్యం చెల్లించుకుంది. కాంగ్రెస్ హయాంలో దశాబ్దాలుగా హింస కొనసాగుతూనే ఉంది. ఆ పరిస్థితిని గత పది, పన్నెండేళ్లలో అధిగ మించి ముందుకు వెళ్తున్నాం. ఈశాన్య రాష్ట్రాల్లో హింసాత్మకంగా పేరుపడిన పలు జిల్లాలు ఈరోజు అభివృద్ధి బాట పడుతున్నాయని మోదీ పేర్కొన్నారు. చొరబాటుదారులకు కాంగ్రెస్ కొమ్ముకాసేదని, అడవులు, భూములు ఆక్రమించుకుని అసోం భద్రత, ఉనికికి ప్రమాదకరంగా మారిన చొరబాటు దారులకు కాంగ్రెస్ రక్షణ కల్పించేందని ప్రధాని అన్నారు. దశాబ్దాలుగా ఈశాన్య రాష్ట్రాల్లో జరిగిన ఈ పొరపాట్లను బీజేపీ ప్రభుత్వం సరిదిద్దుతోందని అన్నారు. కాగా, ప్రధాని అసోం పర్యటనలో భాగం గా గౌహతిలోని లోకప్రియ గోపీనాథ్ బార్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం కొత్త ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనాన్ని శనివారంనాడు ప్రారంభించారు. రూ. 4,000 కోట్ల ఖర్చుతో నిర్మించిన ఈ టెర్మినల్ ఏడాదికి 1.3 కోట్ల మంది ప్రయాణికులకు సేవలం దించనుంది.

# గువాహటిలో అతిపెద్ద టెర్మినల్ ప్రారంభం






ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం గౌహతి లోని 'లోకప్రియ గోపీనాథ్ బార్డోలోయ్ అంతర్జాతీ య విమానాశ్రయం కొత్త ఇంటిగ్రెటెడ్ టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. ఈ టెర్మినల్ 'బాంబు ఆర్చిడ్' అనే కాన్సెప్ట్‌తో రూపొందించారు. అంతేకాదు భారతదేశపు మొట్టమొదటి ప్రకృతి నేపథ్య విమానా శ్రయ టెర్మినల్. ఇది ఏడాదికి 1.3 కోట్ల మంది (13.1 మిలియన్లు) ప్రయాణికులకు సేవలందిస్తుం ది. ఇది ఈశాన్య భారతంలోనే అతిపెద్ద విమానా శ్రయంగా రూపొందింది. 1.4 లక్షల చదరపు మీట ర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. కాంగ్రెస్ నాయకుడు గోపీనాథ్ బార్డోలోయ్‌కు అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం భారతరత్నను ప్రదానం చేసింది. లక్ష దేశీయ మొక్కలతో కూడిన 'స్కై ఫారెస్ట్' ప్రయాణికులను ఎంతగానో ఆకర్షిస్తుం ది. డీజీయాత్ర సౌకర్యం, ఫుల్ – బాడీ స్కానర్లు, అత్యాధునిక సెక్యూరిటీ వ్యవస్థను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ టెర్మినల్ ఆగ్నేయ ఆసియాకు గేట్ వేగా, ఈశాన్య భారత్‌కి ఏవియేషన్ హబ్‌గా ఉండలానే లక్ష్యంతో దీనిని నిర్మించినట్లు తెలుస్తుంది. ఈ టెర్మినల్ అత్యంత సుందరంగా ఉంది.

# మహా జంగిల్‌రాజ్‌కు బీజేపీ చరమగీతం




**- టీఎంసీ సంరక్షణలో చొరబాటుదారులు**

**- మమతా ప్రభుత్వంపై విరుచుకుపడ్డ ప్రధాని మోదీ**

**- పశ్చిమబెంగాల్‌లో అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన**

కోల్‌కతా: తృణమూల్ కాంగ్రెస్ సారథ్యంలోని పశ్చిమబెంగాల్ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేం ద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు. చొర బాటుదారులను కాపాడుకునేందుకు స్పెషల్ ఇంటె న్సివ్ రివిజన్‌ను మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యతిరేకి స్తోందని, బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ ప్రాపకం లభిస్తోందని విమర్శించారు. తహెర్‌పూ ర్‌లో శనివారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఫోన్‌లో ప్రధాని మాట్లాడుతూ పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమగీతం పాడు తుందని చెప్పారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగిం పు రాజకీయాలు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆరోపించారు. 'వాళ్లు బీజేపీని ఎంత గట్టిగానైనా వ్యతిరేకించనీయండి. కానీ పశ్చిమబెంగాల్ అభివృ ద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారో నాకయితే అర్థం కావడం లేదు. మీరు మోదీని వ్యతిరేకించండి, కానీ ప్రజల సంతోషాన్ని అడ్డుకోకండి. ప్రజల హక్కులను కాలరాయకండి. వారి కలలను చెల్లాచెదురు చేసే పాపానికి ఒడికట్టకండి. బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వమని పశ్చిమబెంగాల్ ప్రజలకు ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాను' అని మోదీ విజ్ఞప్తి చేశారు. కాగా, వాతావరణ ప్రతికూలత కారణంగా మోదీ హెలికాప్టర్ తహెర్‌పూర్‌లో దిగలేకపోయింది. దీంతో ఆయన కోల్‌కతా విమానాశ్రయానికి తిరిగి వెళ్లిపోయారు.

**అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన**

పశ్చిమబెంగాల్‌లోని నదియా జిల్లా రణఘాట్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకు స్థాపన చేశారు. వీటిలో రూ. 3,200 కోట్లతో నిర్మించనున్న రెండు జాతీయ రహదారి ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు కోల్‌కతాను సిలిగు రితో అనుసంధానిస్తూ సుమారు రెండు గంటల ప్రయాణ సమయం ఆదా చేస్తాయని పీఎంఓ తెలి పింది. ఈ ప్రాజెక్టులతో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం కావడంతో పాటు పర్యాటకం కూడా పెరుగుతుందని పేర్కొంది.

**మోదీ పర్యటనకు ఆటంకం**

పశ్చిమ్ బెంగాల్‌లోని ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను దారి మళ్లించారు. షెడ్యూల్ ప్రకారం మోదీ శనివారం ఉదయం 10:30 గంటలకు నేతాజీ సుభాశ్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగి 11:15 గం టలకు హెలికాప్టర్ ద్వారా తాహెర్‌పుర్‌కు చేరుకోవా ల్సి ఉండగా.. పొగ మంచు, అననుకూల వాతావ రణం ఆటంకం కలిగించాయి. ఫలితంగా ఆయన అదే హెలికాప్టర్‌లో కోల్‌కతాకు తిరిగి వెళ్లాల్సి వచ్చింది. వాతావరణ పరిస్థితులు అనుకూలించే వరకూ మోదీ అక్కడే వేచి చూశారని అధికారులు తెలిపారు. దీంతో ఆయన పర్యటన ఆలస్యమైనట్టు పేర్కొ న్నారు. నాదియా జిల్లాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొని.. రూ. 3,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించాల్సి ఉంది. దీంతో పాటు ఎన్‌హెచ్–34లోని బరజగులి –కృష్ణానగర్ సెక్షన్‌లో 66.7 కి.మీ నాలుగు లేన్ల విస్తరణ, ఉత్తర 24 పరగణాల జిల్లాలో అదే రహదా రిలోని 17.6 కి.మీ బరసత్–బరజగులి సెక్షన్‌లో నాలుగు లేన్ల నిర్మాణా నికి శంకుస్థాపనలు చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులు కోల్‌కతా, సిలిగురి మధ్య కీలక అనుసంధాన లింకులుగా పనిచేయనున్నాయి. అయితే.. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యం లో ఆయన అక్కడకు వెళ్లలేక పోయారు. ప్రత్యా మ్నాయంగా రోడ్డు మార్గాన వెళ్లాలనుకున్నా.. ఇతర షెడ్యూళ్లకు అంతరాయం కలిగే అవకాశం ఉంది.

# దీపూ హత్య ఘటన: బంగ్లాలో ఏడుగురి అరెస్ట్

**మూక దాడులకు చోటులేదని ప్రకటించిన యూనస్ సర్కారు**

ఇటీవల బంగ్లాదేశ్‌లో నెలకొన్న ఆందోళనల్లో ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశాడన్న ఆరోపణలతో 25 ఏళ్ల దీపూ చంద్రదాస్ అనే హిందూ మతానికి చెందిన వ్యక్తిని ఆందోళనకారులు తీవ్రంగా కొట్టి చంపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతుండటంపై యూనస్ ప్రభుత్వం స్పందించింది.

ఈ హత్య కేసులో ఇప్పటివరకు ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు వెల్లడించారు. తమ ప్రభుత్వ పాలనలో మూక దాడులకు చోటు లేదని, ఈ కేసులో నిందితులకు కఠిన శిక్ష విధిస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిషన్ అల్లర్లపై దర్యాప్తు చేస్తోందన్నారు. ప్రజలంతా సంయమనం పాటించాలని, మూక హింసకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

గతంలో 'విద్యార్థుల ఉద్యమం'లో కీలక పాత్ర పోషించిన ఇంక్విలాబ్ మోంచో యువనేత షరీఫ్ ఉస్మాన్ హాదీ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. అతడి మృతదేహానికి శనివారం అంత్యక్రియలు నిర్వహించినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. బంగ్లాదేశ్‌లో ఆందోళనలు కొనసాగుతోన్న నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న భారతీయులు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని ఆ దేశంలోని భారత హైకమిషన్ అక్కడి భారతీయులకు సూచించింది.



**విషాదకరమైన ఘటన..**

బంగ్లాదేశ్ అల్లర్లలో మైనార్టీ వర్గానికి చెందిన దీపూ చంద్రదాస్‌ను హత్య చేయడం చాలా విషాదకర ఘటనగా కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా.. నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు.

**బంగ్లాలో ఉద్రిక్తతలు.. భారత్-బంగ్లా ఆర్మీ చీఫ్‌ల సంభాషణ!**

బంగ్లాలో నెలకొన్న ఉద్రిక్తతలపై భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆ దేశ ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్-ఉజ్-జమాన్‌తో చర్చించారు. ఈ సందర్భంగా బంగ్లా ఆర్మీ చీఫ్ మాట్లాడుతూ.. తమ దేశంలోని అన్ని భారతీయ ఆస్తులు సురక్షితంగా ఉన్నాయన్నారు. దేశంలో ఉద్రిక్తతలు కొనసాగుతోన్నప్పటికీ ప్రజల భద్రతను కాపాడడానికి యూనస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



## ఇమ్రాన్‌కు.. మరో 17ఏళ్ల జైలు

**- తోషఖానా అవినీతి కేసులో పాక్ కోర్టు తీర్పు**

తోషఖానా అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు మరో 17 ఏళ్ల జైలు శిక్ష పడింది. ఆయన భార్య బుష్రా బీబీకి కూడా ఇదే శిక్ష విధిస్తూ పాకిస్థాన్ కోర్టు శనివారం తీర్పునిచ్చింది. 2021లో ఇమ్రాన్ దంపతులు సౌదీలో పర్యటించారు. ఈ క్రమంలో ఆ దేశ యువరాజు వీరికి ఖరీదైన బుల్గారి ఆభరణాల సెట్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇమ్రాన్ ఈ సెట్‌ను తోషఖానాకు అప్పగించకుండా సొంత ప్రయోజనాల కోసం అమ్మేసుకున్నారనే ఆరోపణలపై కేసు నమోదైంది. దీనిపైనే తాజాగా విచారణ జరిగింది. ఇమ్రాన్ ప్రస్తుతం రావల్పిండిలోని అడియాలా జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఆ జైలులోనే జడ్జి అర్జుమంద్ విచారణ జరిపి.. ఇమ్రాన్ దంపతులకు 17ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. దీంతో పాటు ఒక్కొక్కరికీ 1.64 కోట్ల పాకిస్థానీ రుపాయలు జరిమానా కూడా విధించారు. ఇమ్రాన్ వయసు, ఆయన భార్య మహిళ అనే అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ తీర్పు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పాక్ కోర్టు తీర్పును తాము హైకోర్టులో సవాల్ చేస్తామని ఇమ్రాన్ తరపు న్యాయవాది తెలిపారు.

# ఉక్రెయిన్లోకి చొచ్చుకుపోతున్నాం

**- సైనిక లక్ష్యాల సాధనకు చేరువలో ఉన్నాం**
**- ప్రకటించిన రష్యా అధ్యక్షుడు పుతిన్**

ఉక్రెయిన్ భూభాగంలోకి తమ దళాలు చొచ్చుకుపోతున్నాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. నాలుగేళ్ల యుద్ధం అనంతరం రష్యా తన సైనిక లక్ష్యాలను సాధించడానికి చేరువలో ఉందన్నారు. "రష్యన్ సేనలు వ్యూహాత్మకంగా పూర్తి నియంత్రణతో ముందుకు సాగుతున్నాయి. ఏడాది చివరికి మరిన్ని విజయాలు సాధిస్తాయి. యుద్ధరంగంలో మా సేనలు అన్ని వైపులా ముందుకు వెళ్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వేగంగా, కొన్నిచోట్ల మందకొడిగా సాగుతున్నాయి. అయితే అన్నిచోట్లా శత్రువు వెనకడుగు వేస్తున్నాడు" అని పుతిన్ పేర్కొన్నారు. మరోవైపు.. ఉక్రెయిన్‌కు 9 వేలకోట్ల యూరోల వడ్డీలేని రుణం అందించేందుకు యూరోపియన్ యూనియన్ శుక్రవారం అంగీకరించింది.






**మీడియా మీట్‌లో ఆసక్తికర అంశం**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విలేకరుల సమావేశంలో ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. పుతిన్ ముందే ఓ యువ జర్నలిస్టు.. తన ప్రియురాలికి ప్రపోజ్ చేశాడు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. అసలేం జరిగిందంటే.. విలేకరుల సమావేశంలో పాల్గొన్న పుతిన్‌ను రిపోర్టర్లు పలు ప్రశ్నలు అడగ్గా.. అధ్యక్షుడు బదులిస్తూ వచ్చారు. ఈ క్రమంలో కిరిల్ బజానోవ్ అనే 23 ఏళ్ల యువ జర్నలిస్టువంతు వచ్చింది. అతడు 'నేను పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను' అని ప్లకార్డును పట్టుకొని.. పుతిన్‌ముందే తన ప్రియురాలికి ప్రపోజ్ చేశాడు. దీంతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా నవ్వులు చిందించారు. కిరిల్ మాట్లాడుతూ.. 'నా స్నేహితురాలు దీన్ని చూస్తోంది. ఓల్గా నువ్వు నన్ను పెళ్లి చేసుకుంటావా?. ప్లీజ్ నన్ను పెళ్లి చేసుకో.. నేను నీకు ప్రపోజ్ చేస్తున్నా' అని పేర్కొన్నాడు. వెంటనే ఆ ప్రాంగణంలోని వారంతా చప్పట్లు కొట్టారు. అనంతరం అతడు పుతిన్‌తో మాట్లాడుతూ.. రష్యాలో జీవన వ్యయం పెరగడంపై ఆందోళన వ్యక్తంచేశాడు. తాను, తన స్నేహితురాలు ఎనిమిదేళ్లుగా కలిసి ఉంటున్నామని అయితే, విస్తృత ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా పెళ్లి చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇక, సమావేశం కొనసాగుతుండగా.. ప్రోగ్రామ్ హోస్ట్ కీలక ప్రకటన చేశారు. జర్నలిస్టు కిరిల్ బజానోవ్ ప్రపోజలు అతడి స్నేహితురాలు అంగీకరించినట్లు తెలిపారు. దీంతో పుతిన్‌తో సహా అక్కడున్న వారంతా ఆనందం వ్యక్తంచేస్తూ చప్పట్లు కొట్టారు. తన వివాహ వేడుకకు హాజరుకావాలని కిరిల్ పుతిన్‌ను ఆహ్వానించారు. ఈ ఆహ్వానంపై అధ్యక్షుడినుంచి ఎలాంటి స్పందన లేదు. అయితే, కిరిల్‌కు ఆర్థికసాయం ప్రకటించారు. 'కిరిల్ యువ కుటుంబాల ఆర్థిక పరిస్థితుల గురించి ఆందోళన వ్యక్తంచేశాడు. అది నిజమే. ఇప్పుడు మనం విరాళాలతో అతడి పెళ్లికి కావాల్సిన డబ్బును సేకరించాలి' అని అన్నారు.

## అమెరికాను వదిలి వెళ్లొద్దు

**- సిబ్బందికి గూగుల్ అడ్వైజరీ**




అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ కారణంగా చాలామంది దరఖాస్తుదారుల వీసా అపాయింట్మెంట్లు 2026 అక్టోబరు నెలాఖరుకు వాయిదా పడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్ కొందరు ఉద్యోగులను హెచ్చరించింది. అమెరికాను వీడి బయటకువెళ్లొద్దని అడ్వైజరీ జారీ చేసింది. ఈమేరకు ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది. అమెరికాకు తిరిగి రావడానికి వీసా స్టాంపింగ్ అవసరమయ్యే ఉద్యోగులు నెలలపాటు ఎదురుచూడాల్సి వస్తుందని గూగుల్ న్యాయనిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో యూఎస్ వీసాలపై ఉన్న సిబ్బంది అంతర్జాతీయ ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈమేరకు యాజమాన్యం సిబ్బందికి మెయిల్ పంపింది. డిసెంబరు 15నుంచి హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులకు సోషల్ వెట్టింగును అమెరికా ప్రారంభించిన సంగతి తెలిసిందే. దాంతో వీసా అపాయింట్మెంట్లలో జాప్యం ఎదురవుతోంది. ఎఫ్,జేఎం వంటి వీసాలపైనా ఈ ప్రభావం ఉంటుందని గూగుల్ నిపుణులు పేర్కొన్నారు. ఇప్పటికే అమెరికా వెలుపల ఉన్నవారి విషయంలో మాత్రం ఎలాంటి సూచనలు చేయలేదు.

కాగా.. కొత్త వెట్టింగ్ విధానం వల్ల వీసా ఇంటర్వ్యూలను వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చికి రీషెడ్యూల్ చేసినట్లు ఇటీవల అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రక్రియ మరింత ఆలస్యమవుతున్నట్టు తెలుస్తోంది. వీరి ఇంటర్వ్యూ తేదీలను ఇప్పుడు అక్టోబరు నెలకు వాయిదా వేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను క్షుణ్ణంగా స్క్రీనింగ్ చేసేందుకు అదనపు సమయం పడుతోందని, అందువల్లే ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్టు అమెరికా అధికారులు చెబుతున్నారు. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి గందరగోళంలో పడింది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు సాధించి.. ప్రయాణాల కోసం టికెట్లు బుక్ చేసుకున్నవారు ఇబ్బందులు పడుతున్నారు.

## సుదూర విమాన ప్రయాణం!

**-చరిత్రను తిరగరాసిన చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్**

విమానయాన రంగంలో చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘంగా ప్రయాణించే విమానాన్ని నడిపింది. ఈ విమానం చైనానుంచి అర్జెంటీనా వరకు ఏకంగా దాదాపు 20 వేల కిలోమీటర్లు ప్రయాణించనుంది. ఈ మొత్తం దూరాన్ని చేరుకునేందుకు దాదాపు 26 గంటల సమయం పట్టనుంది. ఇప్పటివరకు సింగపూర్ ఎయిర్‌లైన్స్‌పై ఉన్న ఈ రికార్డును చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ బద్దలు కొట్టింది. విమానయాన చరిత్రలో చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ చరిత్రను తిరగరాసింది. చైనా రాజధాని షాంఘైనుంచి అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఏరీస్ వరకు ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన విమాన మార్గాన్ని ప్రారంభించింది. సుమారు 19,631 కిలోమీటర్ల దూరాన్ని ప్రయాణించేందుకు మొత్తం 25 గంటల 30 నిమిషాల సమయం పడుతుందని సంబంధిత ఎయిర్ లైన్స్ తెలిపింది. ఇప్పటివరకు సింగపూర్ ఎయిర్‌లైన్స్ పేరిట ఉన్న రికార్డును.. ఈ చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ తుడిచిపెట్టేసింది. ఈ కొత్త రూట్ ద్వారా చైనా, దక్షిణ అమెరికా మధ్య ప్రయాణ సమయం 4 గంటలకంటే ఎక్కువగా తగ్గనుంది. చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎంయూ745 విమానం షాంఘైలోని పుడాంగ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి.. ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ గోళార్థాలను దాటుకుంటూ సుమారు 20 వేల కిలోమీటర్ల మేర ప్రయాణించనుంది. షాంఘైనుంచి బయలుదేరిన ఈ విమానం న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో.. ఇంధనం నింపడంతోపాటు.. సిబ్బంది మారడం కోసం కొద్దిసేపు ఆగనుంది. అయితే.. ఆ విమానంలోని ప్రయాణికులు ఇంకో విమానంలోకి మారాల్సిన అవసరం లేకుండా అదే విమానం నేరుగా బ్యూనస్ ఐరీస్‌కు చేరుకుంటుంది.



# టీ20 వరల్డ్ కప్..భారత జట్టు ప్రకటన

- శుభమన్ గిల్‌కు షాక్..
- జట్టులోకి ఊహించని ప్లేయర్

వచ్చే ఏడాది జరిగే టీ 20 వరల్డ్‌కప్ 2026కు సంబంధించిన భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. ప్రపంచ కప్ ఆడే టీమిండియాకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా, అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఈ మెగా టోర్నీ భారత్, శ్రీలంక వేదికగా జరగనుంది. ప్రపంచ కప్ మ్యాచ్‌లు 7 ఫిబ్రవరి 2026 నుంచి ప్రారంభం కానున్నాయి. ఫైనల్ మ్యాచ్ మార్చి 8న జరగనుంది. ఈ టోర్నీలో శుభ్‌మన్ గిల్‌కు చోటు దక్కలేదు. భారత గ్రూప్ స్టేజిలో తన తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న యూఎస్‌ఏతో ముంబై వేదికగా ఆడనుంది. ఇదే రోజు పాకిస్థాన్, నెదర్లాండ్స్ మధ్య కూడా మ్యాచ్ జరగనుంది. అలానే భారత్ గ్రూప్ స్టేజ్‌లో తన చివరి మ్యాచ్ ఫిబ్రవరి 12న నమీబియాతో ఆడనుంది. ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్.ప్రేమదాస స్టేడియం వేదికగా టీమిండియా, పాకిస్థాన్ తలపడనున్నాయి. అనంతరం ఫిబ్రవరి 18న నెదర్లాండ్స్‌తో భారత జట్టు పోటీ పడనుంది. ఫిబ్రవరి 21 నుంచి, మార్చి 1 వరకు సూపర్ 8 మ్యాచ్‌లు జరగనున్నాయి. మార్చి 4న మొదటి సెమీఫైనల్, మార్చి 5న రెండో సెమీఫైనల్ జరగనుంది. టీ20 ప్రపంచ కప్ 2026కు ఆడే భారత జట్టు ఎంపిక విషయంలో ఎవరూ ఊహించని




ట్విస్ట్ చోటుచేసుకుంది. టీ20 భారత జట్టు వైస్ కెప్టెన్‌గా ఉన్న శుభ్‌మన్ గిల్‌కు వరల్డ్ కప్ ఆడే జట్టులో స్థానం దక్కలేదు. అలానే సౌతాఫ్రికాతో ఆడిన చివరి మ్యాచ్‌లో సంజూ ఓపెనింగ్ స్థానం త్యాగం చేయించిన మేనేజ్‌మెంట్.. వికెట్ కీపర్‌గా జితేశ్‌శర్మకు పెద్ద పీట వేసి లోయర్ ఆర్డర్లో ఆడించింది. అయితే, ప్రపంచకప్ 2026 జట్టు నుంచి జితేశ్‌ను తప్పించి.. దేశీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్ఖండ్ కెప్టెన్‌గా, బ్యాటర్‌గా దుమ్ములేపిన ఇషాన్ కిషన్‌ను అనూహ్యంగా ఎంపిక చేసింది. అతడిని బ్యాకప్ ఓపెనర్‌గా ఉపయోగించుకుంటామని బీసీసీఐ తెలిపింది. అదేవిధంగా నయా ఫినిషర్ రింకూ సింగ్‌ను మేనేజ్‌మెంట్ జట్టులోకి ఆహ్వానించింది. మరోసారి వరల్డ్‌కప్ జట్టులో భాగమయ్యే అవకాశం అతడికి ఇచ్చింది. ఈసారి బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా.. టీమిండియా టీ20 సారథి సూర్య కుమార్ యాదవ్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

**భారత జట్టు:**

1. సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్)
2. అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్)
3. సంజూశాంసన్ (వికెట్ కీపర్)
4. అభిషేక్ శర్మ
5. తిలక్ వర్మ
6. హార్దిక్ పాండ్య
7. శివమ్ దూబె
8. రింకు సింగ్
9. బుమ్రా
10. అర్షదీప్ సింగ్
11. హర్షిత్ రాణా
12. వాషింగ్టన్ సుందర్
13. ఇషాన్ కిషన్
14. కుల్‌దీప్ యాదవ్
15. వరుణ్ చక్రవర్తి

## యాషెస్ మూడో టెస్ట్..టార్గెట్ 435..
## ఇంగ్లాండ్ 207/6

యాషెస్ సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా మూడో టెస్టులో ఆస్ట్రేలియా–ఇంగ్లండ్ తలపడుతున్నాయి. నాలుగోరోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ 63 ఓవర్లకు ఆరు వికెట్లు నష్టపోయి 207 పరుగులు చేసింది. ఇంగ్లండ్ గెలుపు నకు ఇంకా 228 పరుగులు కావాలి. 435 పరుగుల విజయ లక్ష్యంతో ఛేదనకు దిగిన ఇంగ్లండ్.. రెండో ఇన్నింగ్స్‌లో తడబడింది. ఆసీస్ బౌలర్ల ధాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు పెవిలియన్‌కి క్యూ కట్టారు. ఆ టీమ్ గెలవాలంటే ఏదైనా అద్భుతం జరిగితే తప్ప అసాధ్యం. ఇంగ్లండ్ బ్యాటర్లలో క్రాలీ(85) రాణించాడు. రూట్(39), బ్రూక్(30) పర్వాలేదనిపించారు. డకెట్(4), ఓలీ పోప్(17), స్టోక్స్(5), జెమీ స్మిత్(2), విల్ జాక్స్(11) తీవ్రంగా నిరాశపర్చారు. ఆసీస్ బౌలర్లో ప్యాట్ కమిన్స్, నాథన్ లైయన్ తలో మూడు వికెట్లు పడగొట్టి.. ఇంగ్లండ్ పతనాన్ని శాసించారు. అంతకుముందు 271/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ 349 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ (170), వికెట్ కీపర్ అలెక్స్ కేరీ (72) రాణించారు. జోష్ ఇంగ్లిస్ (10), పాట్ కమిన్స్ (6), నాథన్ లైయన్ (0), స్కాట్ బోల్యాండ్ (1) స్వల్ప పరుగులకే వెనుదిరిగారు. మిచెల్ స్టార్క్ (7లి) నాటౌట్‌గా నిలిచాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్ 4, బ్రైడన్ కార్స్ 3, జోఫ్రా ఆర్చర్, విల్‌జాక్స్, బెన్‌స్టోక్స్ తలో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.




## నేడు భారత్, పాక్ ఫైనల్ మ్యాచ్

**- అండర్ 19 ఆసియాకప్**

అండర్–19 ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా ఆదివారం జరిగే ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది. వరుస విజయాలతో జోరుమీదున్న యువ భారత్ ఈ తుది పోరుకు సిద్ధమైంది. ఆయుష్ మాత్రే నాయకత్వంలోని ఈ యువ టీమిండియా ఈ మ్యాచ్‌లో ఫేవరెట్ గా ఉంది. లీగ్ దశలో పాక్‌ను యువ భారత్ 90 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. ఈ క్రమంలో ఫైనల్ మరోసారి దాయాదికి తుది పోరుకు భారత్ సిద్ధమైంది. అలానే పాక్ కు షాకిచ్చి రికార్డు స్థాయిలో ఎనిమిదో టైటిల్‌ను పట్టేయాలని టీమిండియా పట్టుదలతో ఉంది. టోర్నీలో ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లు ఆడిన భారత్.. రెండు మ్యాచ్‌ల్లో 400కుపైగా స్కోర్లు చేసింది. దీన్ని బట్టి యువ భారత జట్టు బ్యాటర్ల విధ్వంసం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. యంగ్ ప్లేయర్లు వైభవ్ సూర్యవంశీ, అభిజ్ఞాన్ కుందు సూపర్‌ఫామ్‌లో ఉన్నారు. యూఏఈపై వైభవ్ 95 బంతుల్లోనే 171 పరుగులు చేయగా, మలేసియాపై అభిజ్ఞాన్ డబుల్ సెంచరీ (209) బాదాడు. మిడిల్ ఆర్డర్‌లో ఆరోన్ జార్జి నిలకడగా రాణిస్తు న్నాడు. ఫినిషింగ్‌లో కాన్నిక్ చౌహాన్ అదరగొడుతున్నాడు. లీగ్ స్టేజ్‌లో పాక్‌పై 25






బంతుల్లో 38 పరుగులు చేసిన కెప్టెన్ ఆయుష్ మాత్రే నుంచి భారత్ భారీ ఇన్నింగ్స్ ఆశిస్తోంది. ఇక యంగ్ ఇండియా బౌలింగ్ విషయానికొస్తే.. పేసర్ దేపేశ్ దేవేంద్రన్ కీలకం కానున్నాడు. ఈ కుర్రాడు అదిరిపోయే బంతులు సంధిస్తూ ఆరంభంలోనే వికెట్లు తీస్తున్నాడు. ఇతను మలేసియాతో మ్యాచ్‌లో 22 పరుగులకే 5 వికెట్లు తీశాడు. ఈ టోర్నీలో ఇప్పటి వరకు ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీశాడు. ఇతడికి తోడు దీపేశ్ కూడా విజృంభిస్తే భారత్‌కు తిరుగుండదు. మరోవైపు దాయాది దేశం పాక్‌ను కూడా తక్కువ అంచనా వేయలేం. లీగ్ స్టేజ్‌లో టీమిండియాపై మాత్రమే ఓడి.. మిగిలిన జట్లపై సునాయసంగా పాక్ నెగ్గింది. సెమీస్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ బంగ్లాదేశ్‌ను 121కే ఆలౌట్ చేసి 16.3 ఓవర్లలోనే టార్గెట్‌ను ఛేదించింది. పాక్ ఓపెనర్ సమీర్ మిన్హాస్‌పై భారత బౌలర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరముంది. అతడు టోర్నీలో 299 పరుగులతో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. సమీర్‌ను త్వరగా పెవిలియన్ చేస్తే.. భారత్ కు మంచి ఆరంభం లభించినట్లే. పాక్ పేసర్ అబ్దుల్ సుభాన్ బంతితో అదరగొడుతున్నాడు. మూడు మ్యాచ్‌ల్లోనే 11 వికెట్లు తీశాడు. ఇతడిని భారత్ బ్యాటర్లు ఎలా ఎదుర్కొంటారో చూడాలి. ఈ మ్యాచ్ దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీ గ్రౌండ్‌లో జరగనుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 10.30 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది.

## గిల్‌ను తప్పించడానికి అసలు కారణమిదే!

టీ20 వరల్డ్ కప్ 2026 భారత జట్టు ఎంపిక క్రికెట్ అభిమానులతో పాటు అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ముఖ్యంగా వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న శుభ్‌మన్ గిల్‌ను భారత జట్టు మేనేజ్‌మెంట్ ఎంపిక చేయలేదు. అతడి స్థానంలో ఓపెనర్‌గా సంజూ శాంసన్‌ను ఎంపిక చేసింది. అలానే సౌతాఫ్రికాతో జరిగిన టీ20లో వికెట్ కీపర్‌గా వ్యవహరించిన జితేశ్ శర్మను సెలెక్టర్లు ఎంపిక చేయలేదు. అతడి స్థానంలో దేశవాళీ టోర్నీలో అద్భుత ప్రదర్శన చేస్తున్న ఇషాన్ కిషన్ కు జట్టులో స్థానం కల్పించారు.

**జట్టు కూర్పులో భాగంగానే ఎంపిక**

జట్టు కూర్పులో భాగంగానే శుభ్‌మన్ గిల్‌ను పక్కనపెట్టామని అజిత్ అగార్కర్ తెలిపాడు. జట్టులో 15 మంది ఆటగాళ్లనే ఎంపిక చేయగలమని, ఇలాంటి సందర్భంలో ఎవరో ఒకరు జట్టుకు దూరం కావాల్సి ఉంటుందన్నాడు. శుభ్‌మన్ గిల్ ఎంతటి క్వాలిటీ ప్లేయరో అందరికీ తెలుసని, ప్రస్తుతం అతను పేలవ




ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడని అన్నాడు. గత టీ20 ప్రపంచకప్‌లో కూడా విభిన్న కాంబినేషన్ల కారణంగా అతనికి టీ20 జట్టులో చోటు దక్కలేదని, ప్లేయర్ కంటే టీమ్ కాంబి నేషన్ చాలా ముఖ్యమని అగార్కర్ స్పష్టం చేశాడు. ఈ సారి కూడా టీమ్ కాంబినేషన్‌లో భాగంగా శుభ్‌మన్ గిల్‌ను పక్కనపెట్టాల్సి వచ్చిందని, 15 మంది ఆటగాళ్ల ను మాత్రమే ఎంపిక చేయగలమని వెల్లడించాడు. ఇక వైస్ కెప్టెన్ విషయంపై కూడా అజిత్ అగార్కర్ పలు విషయాలను తెలిపాడు. శుభ్‌మన్ గిల్ లేనప్పుడు అక్షర్ పటేల్ టీ20ల్లో వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడని, ఇప్పుడు కూడా గిల్ అందుబాటులో లేడు కాబట్టి ఆ బాధ్యతలను తిరిగి అక్షర్‌కే అప్పగించామని తెలిపాడు. టాపార్డర్ లో ఆడే వికెట్ కీపర్ కావాలని భావించి.. ఇషాన్ కిషన్‌ను తీసుకున్నామన్నాడు. ప్రస్తుతం అతను సూపర్ ఫామ్‌లో ఉన్నాడని, అంతేకాకుండా అతను ఓపెనర్‌గా కూడా రాణించగలడని అగార్కర్ వెల్లడించాడు.

## నేటి నుంచే శ్రీలంకతో టీ20 సిరీస్

**రికార్డులపై కన్నేసిన స్మృతి, దీప్తి శర్మ**

వన్డే ప్రపంచ కప్ సాధించిన తర్వాత కొంత విరామం తీసుకున్న భారత మహిళా క్రికెటర్లు మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టారు. డిసెంబరు 21 నుంచి శ్రీలంకతో ఐదు టీ20ల సిరీస్‌లో భారత మహిళల జట్టు తలపడనుంది. తొలి రెండు మ్యాచ్లు విశాఖపట్నం వేదికగా, మిగతా మ్యాచ్లు తిరువనంతపురంలో జరగనున్నాయి. స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన, ఆల్రౌండర్ దీప్తి శర్మ భారీ రికార్డులపై కన్నేశారు. మంధాన మరో 18 పరుగులు చేస్తే అంతర్జాతీయ టీ20ల్లో 4,000 పరుగుల మైలు రాయి అందుకున్న తొలి భారత బ్యాటర్ రికార్డులకెక్కనుంది. ఆల్రౌండర్ దీప్తి శర్మ ఆల్‌టైమ్ రికార్డుకు అతి చేరువలో ఉంది. ఆమె మరో ఐదు వికెట్లు తీస్తే ఆస్ట్రేలియా బౌలర్ మేగాన్ షట్ (151)ని అధిగమించి మహిళల టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలవనుంది.

## 'మాస్ మహరాజా' ట్యాగ్ వద్దనుకున్నాం



ఎలాంటి సినిమాలు చూసి పెరుగుతామో వాటి ప్రభావం మనపై ఉంటుందని దర్శకుడు కిషోర్ తిరుమల అన్నారు. రవితేజ కథానాయకుడిగా నటించిన ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రాన్ని ఆయన తెరకెక్కిస్తున్నారు. ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతీ హీరోయిన్లు. ఎస్ఎల్వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచారంలో భాగంగా చిత్ర బృందం ప్రెస్‌మీట్ నిర్వహించింది. రవితేజను దృష్టిలో పెట్టుకుని కథను ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా తీర్చిదిద్దామని దర్శకుడు కిషోర్ తిరుమల అన్నారు. "మీకు కచ్చితంగా నచ్చుతుందని అనుకుంటున్నాం. నా అభిప్రాయాలు, రవితేజవి కలుస్తాయి. మా ఇద్దరికి ఎంటర్టైన్మెంట్ జానర్ అంటే ఇష్టం. ఆయన నటించిన 'పవర్' కోసం పనిచేశా. అప్పటినుంచి పరిచయం ఉంది. 'ఆడాళ్లూ మీకు జోహార్లు' కథ రవితేజకు చెప్పా. డేట్స్ కుదరకపోవడం వల్ల చేయలేకపోయాం. నేనెప్పుడూ కథ, అందులోని పాత్రలబట్టే సినిమాను ముందుకు తీసుకెళ్తాను. అది నచ్చి, 'ఈ సినిమా వరకూ మాస్ మహారాజ్ వద్దు కిషోర్. కేవలం రవితేజ అని వేద్దాం' అన్నారు. నేను 'గీతాంజలి' 27సార్లు, 'నిన్నే పెళ్లాడుతా' 52 సార్లు, 'స్వర్ణ కమలం' 23సార్లు చూశా. ఆ సినిమాలే నన్ను ఎక్కువగా ప్రభావితం చేశాయి. నా అనుభవాలతోనే 'నేను శైలజ', 'ఉన్నది ఒక్కటే జిందగీ', 'చిత్రలహరి' సినిమాలు చేశాను. ఈ సినిమా తీస్తున్నప్పుడు ఒక విషయం మీద నేను రియలైజ్ అయ్యాను. సంక్రాంతికి వచ్చే ఈ చిత్రం మిమ్మల్ని కచ్చితంగా అలరిస్తుంది" అని కిషోర్ తిరుమల అన్నారు.

## డబ్బుకోసమే.. సౌత్ సినిమాలు చేశా



తన అభిప్రాయాలను కుండబద్దలు కొట్టినట్టు చెప్పడం.. నటి రాధికా ఆప్టే స్టయిల్. ఆమె పరిశ్రమకు వచ్చి 20 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు విషయాలు పంచుకున్నారు. తాను ఎదుర్కొన్న ఇబ్బందులు, లైంగిక వివక్ష గురించి మాట్లాడారు. కొన్ని చేదు జ్ఞాపకాలు తనను ఇంకా వెంటాడుతున్నాయన్నారు. "బాలీవుడ్‌లో నాకు కొన్ని ఆఫర్లు వచ్చాయి. నేను వారిని కలవడానికి వెళ్లాను. వాళ్లతో మాట్లాడిన తర్వాత ఇకపై వారిని జీవితంలో కలవకూడదని నిర్ణయించుకున్నాను. ఇండస్ట్రీలో వాళ్లు చాలా పేరున్న వ్యక్తులు. కానీ, వాళ్ల నిజస్వరూపాలు అలా ఉంటాయని కలిసి మాట్లాడిన తర్వాతే తెలుసుకున్నా. నేను వాళ్ల పేర్లు చెబితే అందరూ ఆశ్చర్యపోతారు" అన్నారు. "ఒకప్పుడు నా ఆర్థిక పరిస్థితుల కారణంగా నేను సౌత్ సినిమాలు చేయాల్సి వచ్చింది. అక్కడ ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాను. అప్పుడు నాకు నిజంగా డబ్బు అవసరం కాబట్టే దక్షిణాది సినిమాల్లో నటించాను. కొన్నిసార్లు ఆ సెట్స్‌లో భయంకరమైన అనుభవాలు ఎదుర్కొన్నాను. సెట్ మొత్తంలో నేను ఒక్కదాన్నే మహిళని ఉండేదాన్ని. మారుమూల పట్టణాల్లో షూటింగ్ చేశారు. నా సిబ్బందికి కూడా అనుమతి లేదని చెప్పారు.

సెట్లో మహిళల గురించి అసభ్యకరమైన జోకులు వేసేవారు. ఎంతో అసౌకర్యంగా ఉండేది. నేను సాధారణంగా చాలా ధైర్యంగా ఉంటా. కానీ, ఆరోజుల గురించి ఆలోచిస్తే ఇప్పటికీ నా గుండె భయంతో వేగంగా కొట్టుకుంటుంది. ఏ నటికి అలాంటి పరిస్థితులు రాకూడదు" అని రాధిక చెప్పారు. 2005లో హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చిన ఆమె.. ఆ తర్వాత తమిళం, మరాఠీ, మలయాళ చిత్రాల్లో నటించారు. 2010లో 'రక్త చరిత్ర' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు.

## 'ఛాంపియన్'కు కనెక్టవుతారు



'ఛాంపియన్' మంచి భావోద్వేగాలతో కూడిన కథ అని, అందరికీ కనెక్టవుతుందని అంటున్నాడు యువ కథానాయకుడు రోషన్. స్వప్న సినిమాస్ పతాకంపై ప్రదీప్ అద్వైతం దర్శకత్వంలో తెరకెక్కిన 'ఛాంపియన్' హీరో రోషన్. అనస్వర రాజన్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న మూవీ డిసెంబరు 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ సందర్భంగా రోషన్ మాట్లాడుతూ.. "ఇది 1948లో జరిగిన కథ. యాక్షన్, డ్రామా, వార్ అన్నీ ఉంటాయి. చరిత్రలో బైరాన్‌పల్లి గురించి చాలామందికి తెలుసు. అందులో మైఖేల్ అనే ఒక ఫిక్షనల్ క్యారెక్టర్ని క్రియేట్ చేసి కథని ప్రజెంట్ చేశారు. నేను తెలుగు బాగానే మాట్లాడతాను. ఇందులో నేను పోషించిన పాత్ర పూర్తిగా హైదరాబాదీ. ఆ యాస స్పష్టంగా రావడం కోసం వర్క్ షాప్స్ కూడా చేశాం. ఇక ఇండియాకి స్వాతంత్య్రం వచ్చిన తర్వాతి కాలంలో జరిగిన కథ ఇది. మా డైరెక్టర్ అనేక రిఫరెన్సులు ఇచ్చారు. ఇందులో అద్భుతమైన డ్రామా ఉంది. ప్రతి దానికి ఒక కనెక్షన్ ఉంటుంది" అన్నారు.

"నటనలో భావోద్వేగాలు పండించాలంటే అందుకు తగిన మానసిక పరిపక్వత రావాలి. ఈ మూడేళ్లలో నా ప్రయాణం చాలా భిన్నంగా సాగింది. చాలా నేర్చుకున్నాను. స్క్రిప్ట్ విషయంలో పెద్దగా తలదూర్చను. కథ వినగానే నచ్చింది. కచ్చితంగా ఈ సినిమానే చేయాలనుకున్నాను. అయితే నా క్యారెక్టర్ ఎలా చేయాలి? ఎలా ఉంటే బాగుంటుందనేది దర్శకుడు ప్రదీప్‌తో చర్చించే వాడిని. నేనొక్కడినే కాదు బైరాన్‌పల్లి గ్రామంలో ప్రతి పాత్రకూ ప్రాధాన్యం ఉంటుంది. ఈ సినిమాలో నాన్నతో పనిచేసిన చాలా మంది నటీనటులతో కలిసి నటించే అవకాశం దొరికింది. ఇందులో హీరో హీరోయిన్ మధ్య డ్రామా అనే కాన్సెప్ట్‌తో చాలా మంచి ఫన్ ఉంటుంది.

## అక్షయ్‌పట్ల అసూయ లేదు




ధురంధర్'లో మాధవన్ పాత్రకు తగిన గుర్తింపు రాలేదని.. ఆయనకంటే అక్షయ్‌ఖన్నాకే ఎక్కువ ప్రశంసలు వస్తున్నాయని నెట్టింట దర్శనమిస్తున్న పోస్టులపై మాధవన్ స్పందించారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను అక్షయ్ విషయంలో ఎంతో ఆనందంగా ఉన్నానన్నారు. "అక్షయ్ ప్రతిభావంతుడు. 'ధురంధర్'లో అద్భుతంగా నటించారు. ఆయనకు వస్తున్న ప్రశంసలకు పూర్తి అర్హుడు. ఆయన కెరీర్‌లో ఎన్నో వేల ఇంటర్వ్యూలిచ్చారు. సినిమా కోసం ఎంతో కష్టపడతారు. మూవీ ప్రేక్షకుల ముందుకొచ్చిన తర్వాత ఇంట్లో కూర్చొని సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తారు. ఆయనతో పోలిస్తే నేను చాలా తక్కువ కష్టపడతాను. అక్షయ్‌స్థాయి వేరు. ఆయన జయాపజయాలను సమానంగా తీసుకుంటారు. 'ధురంధర్'లాంటి గొప్ప సినిమాలో నేను భాగమైతే చాలనుకున్నాను. ఆ సినిమా చరిత్ర సృష్టిస్తోంది. అంత గొప్ప చిత్రంలో నేనూ భాగం కావడం ఆనందంగా ఉంది. అక్షయ్, దర్శకుడు ఆదిత్యధర్ ఇద్దరిదీ ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం" అని మాధవన్ అన్నారు. ఇప్పటికే ఈ సినిమాపై సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. తాజాగా దర్శకుడు సందీప్ వంగా దీనిపై పోస్ట్ పెట్టారు.

"ధురంధర్ అనే పేరు ఈ సినిమాకు సరిగ్గా సరిపోతుంది. ఎలాంటి గందరగోళం లేకుండా కథను తెరకెక్కించారు. సంగీతం, స్క్రీన్‌ప్లే అద్భుతంగా కుదిరాయి. రణ్‌వీర్ సింగ్, అక్షయ్ ఖన్నా వారి పాత్రలకు వందశాతం న్యాయం చేశారు" అని పోస్టులో రాసుకొచ్చారు. మరుగునపడిన త్యాగాలను కళ్లకు కట్టినట్టు చూపించారని దర్శకుడిపై ప్రశంసలు కురిపించారు. ఈ పోస్టుపై ఆదిత్య స్పందిస్తూ.. ధన్యవాదాలు తెలిపారు.

## ఓటీటీకి.. రామ్ సినిమా

రామ్ పోతినేని ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'. ఓ అభిమాని కథగా ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చిన సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా డిసెంబర్ 25నుంచి స్ట్రీమింగ్ కానున్న విషయాన్ని తెలుపుతూ అధికారిక ప్రకటన విడుదల చేశారు. తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో ఇది అందుబాటులో ఉండనున్నట్లు వెల్లడించింది. మహేశ్‌బాబు పి దర్శకత్వం వహించిన సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర, యువ కథానాయిక భాగ్యశ్రీ బోర్సే కీలక పాత్రల్లో నటించారు.

కథేంటంటే..: వందో సినిమా చేస్తున్న అగ్ర కథానాయకుడు సూర్య (ఉపేంద్ర). అభిమానులు ఆయనను ఆంధ్ర కింగ్ అంటూ ఆరాధిస్తుంటారు. ఆ సినిమా ముందుకు కదలాలంటే రూ.3 కోట్లు అవసరమవుతాయి. సూర్య చాలామందిని సాయం కోరినా ఫలితముండదు. చివరికి తాను ఉంటున్న ఇంటిని, కార్లని అమ్మేయాల్సిన పరిస్థితులు తలెత్తుతాయి. ఆ సంఘర్షణ కొనసాగుతుండగానే.. సూర్య అకౌంట్లో రూ.3 కోట్లు జమవుతాయి. ఆ డబ్బు తనకు వీరాభిమాని అయిన సాగర్ (రామ్ పోతినేని) అకౌంట్‌నుంచి జమ అయినట్టు తెలుతుంది. ఒక అభిమాని తనకు అంత డబ్బు పంపాడని తెలుసుకుని ఆశ్చర్యపోతాడు. పరిచయం కూడా లేని ఆ అభిమానిని కలుసుకోవాలని బయల్దేరతాడు సూర్య. ఆ క్రమంలో తూర్పు గోదావరి జిల్లాలోని ఓ లంక గ్రామానికి చెందిన సాగర్ గురించి సూర్యకు ఎలాంటి విషయాలు తెలిశాయి? తన హీరో కోసం సాగర్ చేసిన త్యాగం ఎలాంటిది? సాగర్‌ని ప్రేమించిన మహాలక్ష్మి ఎవరు? తదితర విషయాల్ని సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.



## మలయాళ నటుడు శ్రీనివాసన్ కన్నుమూత



ప్రముఖ మలయాళ నటుడు, దర్శకుడు శ్రీనివాసన్ (69) తుదిశ్వాస విడిచారు. గతకొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతోన్న ఆయన శనివారం కన్నుమూశారు. నాలుగు దశాబ్దాలకు పైగా మలయాళ చిత్ర పరిశ్రమకు ఆయన సేవలు అందించారు. 1956లో ఇండస్ట్రీకి వచ్చిన ఆయన 225కు పైగా చిత్రాల్లో నటించారు. తన ప్రతిభతో శ్రీనివాసన్ ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. 1989లో ఆయన స్వీయ దర్శకత్వంలో వచ్చిన మలయాళ సినిమా 'వదక్కునొక్కియంత్రం' ఉత్తమ చలనచిత్రంగా కేరళ రాష్ట్ర అవార్డును సొంతం చేసుకుంది. శ్రీనివాసన్ మృతిపై పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.